తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
4 డిసెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 169
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా
# మారుస్తాం

- హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా
- ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు
- నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా?
- కిషన్ రెడ్డిని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం
- ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకురాలేదు
- కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి
- పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్
- అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ దే
- రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో రైజింగ్ ఉత్సవాల నిర్వహణ

**హైదరాబాద్‌తరంగాలు**

హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద గల -మిగతా 2 లో




## త్వరలో పంచాయతీ ఎన్నికలకు నగరా

- పంచాయతీరాజ్ చట్టసవరణపై ప్రభుత్వం కసరత్తు
- రిజర్వేషన్ల కాలపరిమితిలో మార్పుకు సన్నద్ధం
- కలెక్టర్, ఉప సర్పంచ్ అధికారాలకు కోతవిధించే అవకాశం

**హైదరాబాద్ తరంగాలు**

తెలంగాణలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా మోగనుంది. అయితే అది బీసీ కులగణన తర్వాతే. అందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో 12,992 పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్ కాల పరిమితి ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు నడుస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంచుతామని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల హామీ ఇవ్వడంతో అందుకు తగ్గట్టుగా ఇప్పుడు బీసీ కుల -మిగతా 2 లో



## ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ


- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం
- రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు
- ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు
- ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన
- లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన

**హైదరాబాద్ తరంగాలు**

తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా -మిగతా 2 లో


## పకడ్బందీగా న్యాయ చట్టాలు

- నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు
- బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి
- భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు
- చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ



**చండీఘడ్,తరంగాలు**

రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన -మిగతా 2 లో



## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

- ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఈమెయిల్
- అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు

**న్యూఢిల్లీ,**

గత కొంతకాలంగా బాంబు బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు దేశంలోని పలు విమానాశ్రయాలు, విమానాల్లో బాంబు ఉన్నట్టుగా బెదిరింపు కాల్స్ -మిగతా 2 లో

## నియంత పాలనకు చరమ గీతం పాడి ఏడాది


**గడీల పాలనతో రాష్ట్రం విసిగిపోయింది**

**కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్**



**హైదరాబాద్,తరంగాలు**

రాష్ట్రంలో నియంత పాలనకు చరమ గీతం పాడి ఏడాది అయ్యింది. ప్రజా పాలన ఏర్పాటుకు సంపూర్ణంగా సహకరించిన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ గడీల పాలన, ఫామ్ హౌస్ పాలనతో విసిగిపోయింది తెలంగాణ. అవినీతి, కుటుంబ పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటైంది. సంపూర్ణ మెజారిటీ ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు.ఏడాది పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మిగతా మంత్రుల సమిష్టి నిర్ణయాలతో తొలి ఏడాది -మిగతా 2 లో



## హైడ్రాకు భారీగా నిధులు కేటాయింపు

- రూ. 50 కోట్ల నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్,తరంగాలు**

హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, పార్కుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా కు తెలంగాణ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించింది. మంగళవారం, హైడ్రా కార్యాలయ నిర్వహణకు, వాహనాల కొనుగోలుకు రూ. 50 కోట్ల నిధులు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఆవిర్భావం తరువాత -మిగతా 2 లో



## ఎన్‌కౌంటర్ పరిణామాలు పై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

- తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం
- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ

**తరంగాలు హైదరాబాద్,**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏటూరునాగారం ఎన్‌కౌంటర్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మరణించిన విషయం తెలిసిందే. అయితే తన భర్త మల్లయ్య మృతదేహానికి పంచనామా సరిగా జరగలేదని, డెడ్‌బాడీపై కాలిన గాయాలు ఉన్నాయంటూ కే.ఐలమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. పిటిషనర్, -మిగతా 2 లో

జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper

# హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా మారుస్తాం

(మొదటి తరువాయి)

హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రైజింగ్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా మూసీ సుందరీ కరణ పేరుతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి విషయంలో తాము వెనుకడుగు వేయబోమన్నారు. హైదరాబాద్ నగరం అంటేనే దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు గల నగరంగా పేరుగాంచిందన్నారు. ఈ నగరం ఎందరో యువకులకు ఉపాధినిస్తుందని, ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఎందరో నాయకులు, ఐటీ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి నగరం అభివృద్ధికి దోహద పడ్డారన్నారు. పిజెఆర్ వల్లే గోదావరి జలాలు నగరానికి వచ్చాయని తెలిపారు. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలకు పోటీనిచ్చే సత్తా ఉన్న నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎంతెలిపారు. ఎన్నో కంపెనీలు ఇక్కడ ఉన్నాయని, ప్రభుత్వానికి 65 శాతం ఆదాయం ఇక్కడి నుండే వస్తుందన్నారు. తెలంగాణ మణిహారంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం సాగిస్తున్నామని, 7 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి హోదాలో గల సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, కేంద్రంతో మాట్లాడి ఒక్క రూ.10 వేల కోట్లు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట తాము నిర్వాసితులకు అండగా నిలబడుతుంటే, అక్కడికి వెళ్లి నిద్రలు చేయడం మాని కేంద్రం నుండి నిధులు తీసుకురావాల్సిన భాధ్యత కిషన్ రెడ్డిపై ఉందన్నారు. ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకు రాలేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలని, నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా? మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎంత నిధులు తీసుకొస్తవ్ అంటూ సీఎం ప్రశ్నించారు. పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కి పరిమితమై, తాము చేసే అభివృద్ధికి అడ్డు పెట్టడం ఎలా అంటూ ఆలోచిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. ట్యాంక్ బండ్ నీరు పాలమాదిరిగా మారుస్తామని హామీలిచ్చి, పదేళ్లు అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ ఎస్ , బీజేపీలపై చర్చించేందుకు తాను సిద్దమని, మీ పాలసీ డాక్యుమెంట్ ను తెలంగాణ సమాజానికి చూపించండంటూ సీఎం సవాల్ విసిరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి తాము కట్టుబడి, వేల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తామని, అఖిల పక్ష సమావేశం సైతం నిర్వహిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ఏమేమి సలహాలు ఇస్తారో ఇవ్వండి అంటూ సీఎం పిలుపునిచ్చారు. రాజధాని గుండా ప్రవహిస్తున్న మూసీ నదికి పునరుజ్జీవం తీసుకువచ్చి మురికి కూపంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు. దాంతో పాటు హైదరాబాదు నగరాన్ని గ్లోబల్ సిటీగా మార్చి పర్యాటకంగా, అందంగా అభివృద్ధి చేసి, మూసిని జీవ నదిగా మార్చాలని తమ ప్రభుత ముందుకుపోతందన్నారు. ఇది ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల పైగా ప్రవహిస్తున్న మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి పునరుజ్జీవం తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నది. గోదావరి నీళ్లను తీసుకువచ్చి మూసీలో కలిపి పునరుజ్జీవం తీసుకువస్తామన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి విద్య ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించలేమన్న భయంతో కుట్రపూరితంగా బిఆర్ఎస్ తన సోషల్ మీడియా ద్వారా ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. హైదరాబాద్ నగరం మీద ప్రేమ, పేదవాళ్లపై అభిమానం ఉంటే సహకరించాల్సింది పోయి కుట్రలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో హైదరాబాద్ మహానగర అభివృద్ధి కోసం పది వేల కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు.

# త్వరలో పంచాయతీ ఎన్నికలకు నగరా

(మొదటి తరువాయి)

గణన జరుగుతోంది. ఈ సర్వే తర్వాత బీసీ జనాభా దామాష పద్దతిన పంచాయతీలు బీసీలకు రిజర్వే చేయనున్నారు. అయితే ఇందు కోసం పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులు చేయాల్సి ఉంది. అందుకు తగ్గట్టుగా వచ్చే శాసనసభ సమావేశాల్లో పంచాయతీ రాజ్ బిల్లులో సవరణలు చేయనున్నారు. కేవలం బీసీ రిజర్వేషన్ల కోసమే కాకుండా మరి కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని పంచాయతీ రాజ శాఖ అధికారులు చెబుతున్నారు. బీఆర్ఎస్ సర్కార్ హాయంలో అంటే 2018లో పంచాయతీ రాజ్ బిల్లు తీసుకువచ్చింది. అందులో పదేళ్ల కోమారు అంటే రెండు టర్మ్ల తర్వాతే రిజర్వేషన్ల మార్పుపై నిర్ణయం తీసుకునేలా చట్టంలో పేర్కొంది. అంతకు మునుపు ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్లు మార్పు ఉండేది. కాని కేసీఆర్ హాయంలో దాన్ని పదేళ్లకు చేసింది. ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్ల మార్పు వల్ల ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయని, అభివృద్ధి కుంటుపడుతుందని అప్పటి ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ సర్కార్ దీన్ని ఐదేళ్లకు కుదించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు బిల్లులో మార్పులు తెచ్చేందుకు పంచాయతీ రాజ్ శాఖ సిద్ధమవుతోంది. ప్రస్తుత పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌లను సస్పెండ్ చేసే అధికారం కలెక్టర్లకు ఉంది. అయితే సర్పంచ్‌లు ప్రజల చేత ఎన్నుకోబడిన వారు. వారిని తొలగించే అధికారం కలెక్టర్లకు కట్టబెట్టడంపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సర్పంచ్‌లు దీన్ని వ్యతిరేకించారు. ప్రజా ప్రతినిధులు ఈ అధికారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు రేవంత్ సర్కార్ సానుకూలంగా స్పందించింది. వచ్చే బిల్లులో ఈ మేరకు కలెక్టర్ అధికారాలకు కోత పడనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ కట్టబెట్టింది. దీంతో పంచాయతీలో సర్పంచ్ ఏ పని చేయాలన్నా ఉప సర్పంచి సంతకం పెడితేనే నిధులు విడుదల అయ్యే పరిస్థితి. దీంతో చాలా పంచాయతీల్లో సర్పంచ్ ఓ పార్టీ వ్యక్తి అయితే, ఉప సర్పంచ్ మరో పార్టీ వ్యక్తి ఎన్నికవడం జరిగింది. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ ఆ పంచాయతీ అభివృద్ధి కుంటుపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే అప్పటి ప్రభుత్వం ఉపసర్పంచ్‌కు చెక్ పవర్ ఇవ్వడం ద్వారా సర్పంచ్ అవినీతికి పాల్పడకుండా ఉంటారన్న ఉద్దేశాన్ని వెలిబుచ్చింది. అయితే దీనిపై సర్పంచ్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. సర్పంచ్‌తో సమానంగా ఉప సర్పంచ్‌కు చెక్ పవర్ ఇస్తే తమ పదవికి విలువ ఏంటని పార్టీ వేదికలపైన ప్రశ్నించిన సందర్భాలున్నాయి. వచ్చే బిల్లులో ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దు చేసే దిశగా పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులున్నాయి. ఉప సర్పంచ్‌కు బదులు పంచాయతీ కార్యదర్శికి ఆ అధికారం ఇచ్చే అవకాశం ఉంది.పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలి. ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారు పోటీకి అనర్హులు. అయితే మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపాలిటీల్లో కార్పోరేటర్లకు, మున్సిపల్ ఛైర్మన్లకు ఇలాంటి నిబంధన లేదు. అదే రీతిలో కార్పోరేషన్లలో కార్పోరేటర్లకు, మేయర్ ఎన్నికకు ఈ నిబంధన లేదు. కేవలం పంచాయతీ రాజ్ చట్టంలోనే పేర్కొనడంపై విమర్శలు వచ్చాయి. దీన్ని మార్చాలన్న డిమాండ్ ఉంది. ఈ దఫా అసెంబ్లీసమావేశాల్లో ఈ దిశగా మార్పు ఉండే అవకాశం ఉంది. సర్పంచ్‌లకు ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయరాదన్న నిబంధన తొలగించి పోటీకి వెసులుబాటు కల్పించవచ్చు.ప్రతీ మండలంలో జనాభాను బట్టి ఎంపీటీసీ స్థానాలు ఉంటాయి. ప్రతీ ఐదు వేలమందికి ఓ ఎంపీటీసీ ఉండే అవకాశం ఉంది. అయితే మారిన జనాభా నిష్పత్తిని బట్టి ఎంపీటీసీల సంఖ్య పెరగలేదు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న మండలాలు ఉన్నాయి. ఐదు కన్నా తక్కువ మంది ఎంపీటీసీలున్న మండలాలు ఉన్నాయి

## ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

(మొదటి తరువాయి)

శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్? కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్? న్యూస్? చెప్పింది. రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది.

# నియంత పాలనకు చరమ గీతం పాడి ఏడాది

(మొదటి తరువాయి)



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో వెలిగిపోతోందన్నారు. ప్రస్తుతం రైజింగ్ తెలంగాణగా ఉందన్న విషయం ప్రజలకు అందరికి తెలుసన్నారు.

దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేనంత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు టీపీసీసీ. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సదుపాయం, ఆరోగ్య శ్రీ 10 లక్షల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ కనెక్షన్ ఇచ్చి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ కోసం 21 వేల కోట్ల రూపాయల కేటాయించిందన్నారు. దీని ద్వారా 23 లక్షల మందికి లబ్ది జరిగిందన్ని విషయాన్ని వక్కానించారు మహేష్‌కుమార్. ధాన్యం 500 రూపాయల బోనస్‌తో రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఒక్క ఏడాదిలో సుమారు 54 వేల 500 ఉద్యోగాలు ఇచ్చి యువతను అదుకుందని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ లు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. డ్రగ్స్ నివారణకు కృషి జరుగుతోందని వివరించారు.ఇక మూసీ నది పునర్జీవనం ఒక అద్భుతమైన పథకంగా వర్ణించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఓ వైపు పథకాలు.. మరోవైపు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఏడాదిలో అన్ని రకాలుగా సహకరించిన ప్రజలకు తన వంతు ధన్యవాదాలు తెలిపారు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్.

## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

(మొదటి తరువాయి)

చేసిన ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. దుండగుల బెదిరింపు కాల్స్‌తో అటు ప్రజలు, ఇటు అధికార యంత్రాంగాన్ని టెన్షన్‌లో పడేస్తుంటారు. తాజాగా ప్రపంచంలోని ఏడు వింతల్లో ఒకటైన తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు మెయిల్ రావటం కలకలం రేపింది. తాజ్ మహల్ ను పేల్చివేస్తామంటూ ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఓ ఈమెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు రంగంలోకి దిగారు. ఆగ్రాలోని తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేసినట్టుగా అధికారులు వెల్లడించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాజ్ మహల్ వద్ద బాంబ్ డిస్పోజల్ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్స్‌తో రంగంలోకి దిగారు. తాజ్‌మహల్ పరిసర ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, ఇతర బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాయి. కానీ అక్కడ అనుమానస్పద వస్తువులు ఏమీ కూడా కనపించలేదని అధికారులు వెల్లడించారు. తాజ్‌మహల్‌కు వచ్చిన బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై విచారణ చేస్తున్నామని ఏసీపీ తాజ్ సెక్యూరిటీ సయ్యద్ అరీబ్ అహ్మద్ తెలిపారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మెయిల్ వచ్చిన వెంటనే ఆగ్రా పోలీసులకు, ఇతర ఉన్నతాధికారులకు సమాచారం అందించామని ఉత్తరప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ దీప్తి వాత్స పేర్కొన్నారు.

## పకడ్బందీగా న్యాయ చట్టాలు

(మొదటి తరువాయి)

70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది‘ అని పేర్కొన్నారు. ‘చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ పక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

## ఎన్‌కౌంటర్ పరిణామాలు పై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

(మొదటి తరువాయి)

ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులను ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పరిణామాలు, పంచనామాపై సమగ్ర నివేదిక సమర్పించాలన్న న్యాయస్థానం ఆదేశించింది. మిగతా మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే మావోయిస్టుల మృతదేహాలను భద్రపరిస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. మృతదేహాలకు నిబంధనల ప్రకారమే పోస్టుమార్టం నిర్వహించామన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టు ఆదేశాల అనుసారమే పంచనామా ప్రక్రియ పూర్తి చేశామని, 8 మంది వైద్య నిపుణులతో ఈ ప్రక్రియ పూర్తి చేశామని హైకోర్టుకు గవర్నమెంట్ ప్లీడర్ తెలిపారు. దీంతో పోస్టుమార్గం సమద్ర నివేదికను సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేస్తున్నట్టు పేర్కొంది.

## హైడ్రాకు భారీగా నిధులు కేటాయింపు

(మొదటి తరువాయి)

జీహెచ్ఎంసీ(ఉఊఓఅ) పరిధిలోని పలు చెరువులు, కుంటలు ఆక్రమణల నుండి విముక్తి పొందాయి. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నగరంలోని పర్యావరణాన్ని కాపాడేందుకు ఈ సంస్థ నిరంతర శ్రమ చేస్తోంది. ల్గ÷ద్రాకు మరింత శక్తివంతమైన అధికారాలు ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ద్వారా హైడ్రా అనేక విస్తృత అధికారాలను పొందుతూ, చెరువుల రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను అధునాతన సాంకేతిక పద్ధతులు, వాహనాల కొనుగోలు, కార్యాలయ నిర్వహణకు ఉపయోగించనున్నారు. ఈ నిధులు హైడ్రా పనితీరుకు మరింత బలం చేకూరుస్తాయి. ఈ చొరవతో చెరువుల సంరక్షణ, పర్యావరణ రక్షణలో హైదరాబాద్ నగరం దేశానికే ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. బడంగ్‌పేట కార్పొరేషన్‌లో హైడ్రా కొరడా ఝుళిపించింది. అల్మాస్‌గూడ 5వ డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో పార్కు స్థలాన్ని ఆక్రమించి, ఓ వ్యక్తి కంటైనర్ ఏర్పాటు చేసిన ఘటనపై హైడ్రా, పోలీసులు చర్యలు తీసుకున్నారు. కాలనీ వాసులు ఈ సమస్యను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి నివేదించారు. గతంలో ఈ ఘటనపై కమిషనర్, హైడ్రా, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వెంటనే చర్యలు తీసుకోవడం లేదని వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న లక్ష్మారెడ్డి, హైడ్రా, మున్సిపల్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం తెల్లవారుజామున హైడ్రా, మీర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టి, పార్కు స్థలంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌ను ధ్వంసం చేశారు. చిన్నారులు ఆడుకునేందుకు ఆటపరికరాలను తిరిగి ఏర్పాటు చేశారు. హైడ్రా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ, ఇతర పార్కు స్థలాల ఆక్రమణలపై కూడా ఫిర్యాదులు అందాయని, వాటిపై త్వరలోనే చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి





-సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ చూపుతున్న ప్రభుత్వం

-నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ల ఏర్పాటు

-గ్రామస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించాలి

-రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు

-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి ప్రతినిధి ,03డిసెంబర్,(తరంగాలు):** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం విద్యుత్ శాఖ అధికారులతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు దృష్టి పెట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్పూర్ డిఈ రాంబాబు,పాలకుర్తి ఏడిఈ శ్రీనివాస్ తో పాటు విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్తు సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.గ్రామాల వారీగా విద్యుత్ శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు.లూజ్ లైన్ల సమస్య తీవ్రంగా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.లూజ్ లైన్ సమస్యలు పరిష్కరించి మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వవాటిని పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ప్రాణహాని జరుగుతుందని సమీక్షలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామస్థాయిలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టిందన్నారు.గ్రామస్థాయిలో విద్యుత్ అధికారులు రైతులతో కలిసి సమస్యను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రైతులకు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.పాలకుర్తి మండలం లో 400 మిడిల్ పోల్స్, కొడకండ్ల మండలంలో 300 మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు.విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించి,రైతులకు నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు పాలకుర్తి మండలంలో తొర్రూరు,మల్లంపల్లి,ముత్తారం గ్రామాల్లో మూడు సబ్ స్టేషన్లను మంజూరు చేయించామని,వెంటనే నిర్మాణ పనులు పూర్తిచేసి వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు.విద్యుత్ శాఖ సమీక్షలో పాలకుర్తి అర్బన్ ఏఈ ఆవిరినేని రణధీర్ రావు,రూరల్ ఏఈ బోయిని సత్తయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి ఏఎంసీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి,విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్లు రాంబాబు,రాకేష్,మన్విత ఏవో గోపాల్ రెడ్డి,వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో 14 వ రోజుకు చేరిన అన్నప్రసాద వితరణ..





**డిసెంబర్ 03(తరంగాలు):మిర్యాలగూడ ఆర్సీ,** మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో 14 వ రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను మంగళవారం పులిమేడు ఆశ్రమ గురు స్వామి దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా భజనలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. పూజలో మిత్ర స్వామి మరియు వారి బృందం పాల్గొనడం జరిగింది ఇట్టి మహా అన్నప్రసాద కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,బండారు కుశలయ్య గుడిపాటి నవీన్ సహకారంతో నిర్వహించబడుతుంది. ఈ అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న గురు స్వామి జానకి రామ్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గత 7 సంవత్సరాల నుండి అయ్యప్ప స్వాములకు ప్రతి సంవత్సరం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసిన విషయం అందరికీ తెలిసిందే అలాగే అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజలు ఘనంగా జరిపించారు ముఖ్యంగా మన ప్రియతమ ఎమ్మెల్యే కి అయ్యప్ప స్వాములు అంటే ఆమితమైన భక్తిశ్రద్ధలతో చూసుకుంటారు ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి మనకు ఎమ్మెల్యే ఉండడం నిజంగా మన అదృష్టం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు, 25 వ వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి,సుబ్బారెడ్డి, ఆర్టీసీ రాజా దప్పు శ్రీనివాస్ మారుతి వెంకట్ రెడ్డి, కుప్పాల శ్రీను మిత్ర,హరీష్ నవీన్,మోహన్ రెడ్డి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 03(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లోని మండల వనరుల కేంద్రం నందు దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగినది.మంగళవారం రోజు దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకి ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడిఓ జె రాములు నాయక్ మాట్లాడుతూ దివ్యాంగుల విద్యార్థులకు ప్రభుత్వ పరంగా రావల్సిన రాయితీలు వారికి వచ్చే విధంగా నా వంతుగా కృషి చేస్తానని తెల్పడం జరిగినది. దివ్యాంగుల విద్యార్థులను కూడా అందరి విద్యార్థులతో కలిపి బోధన చేయాలని వారిని అందరితో సమానంగా చూడాలనీ మండల విద్యాధికారి కొత్త మహా దేవరెడ్డి మాట్లాడూతు అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయటం జరిగినది.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంచార్జీ ఎంపీఓ ఏల్మినేటీ లోకేశ్వర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై రామ్ దయాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు సిహెచ్ చిత్తరంజన్, జి శ్రీను,ఐఈఆర్పీ సిహెచ్ బాలరాజు, సిఆర్పీ కె సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేద కుటుంబాలకు బాసటగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సేవలు అమోఘం

-వికలాంగులకు బ్యాటరీ సైకిల్లు పంపిణీ




**రాయపర్తి,03డిసెంబర్,(తరంగాలు):** నిరుపేద కుటుంబాలకు బాసటగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ నిలుస్తుందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నలుగురు వికలాంగులకు మానవతా దృక్పధ కోణంలో ఆలోచించి వాళ్లకి ఏదైనా చేయాలనే ఉద్దేశంతో నిరుపేద కుటుంబాలకు చెందిన వికలాంగులకు బ్యాటరీ సైకిల్లను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు.ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలకు బాసటగా,వికలాంగులకు మనోధైర్యం నింపుతూ వికలాంగులకు చేదోడు వాదోడుగా నిలబడాలని ఉద్దేశంతో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాటరీ సైకిల్ పంపిణీ చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేంద్ర రాథోడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, తెలంగాణ ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్,సాయికిరణ్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# రికార్డుల నిర్వహణలో అలసత్వం తగదు.

-పుస్తక నిర్వహణలో నిబంధనలు పాటించాలి

-ఏపీఎం వేణు. సిబిఓ ఆడిటర్ వెంకట్.



**వర్ధన్నపేట ప్రతినిధి, 03డిసెంబర్ (తరంగాలు):** గ్రామైక్య సంఘాల సహాయకులు వివో రికార్డుల నిర్వహణలో అలసత్వం చేయడం తగదని వర్ధన్నపేట ఏపిఎం వేణు,సెర్ప్ సిబిఓ ఆడిటర్ వెంకట్ లు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెస్ కార్యాలయంలో సెర్ప్ సీఈఓ ఆదేశానుసారం వరంగల్ జిల్లా డిఆర్డిఓ కౌసల్యాదేవి సూచన మేరకు 2024-25 ఆర్థిక సం.రానికి సంబంధించిన అంతర్గత ఆడిట్ ను జిల్లావ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా వివోలను ఏప్రిల్ 2024 నుండి సెప్టెంబర్2024 వరకు జరిగిన లావాదేవీల రసీదు, ఓచర్ సపోర్ట్ బిల్లులతోపాటు పలు రికార్డులను పరిశీలించడం జరిగింది.ఆడిట్లో గుర్తించిన లోపాలను నివేదిక రూపంలో జిల్లా మరియు రాష్ట్రస్థాయి అధికారులకు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.రికార్డుల నిర్వహణలో కొట్టివేతలు దిద్దుబాట్లు తోపాటు ఎలాంటి పొరపాట్లు పునరావృత్తం అయినట్లయితే శాఖ పరమైన చర్యలు గైకొనడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ ఆడిట్ పరిశీలనలో ఎమ్మెస్ అధ్యక్షురాలు అరుణ,సీబీఓ ఆడిటర్ వెంకట్ సీసీలు గోలి కొమరయ్య,టి. రమేష్,వివో ప్రతినిధులు హైమ,సునీత, నజీమా,వివో ఏలు పద్మ, సుభద్ర,లలిత, స్రవంతి,విజయ, రాణి, కంప్యూటర్,ఆపరేటర్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జఫర్గడ్ డిసెంబర్ 3( తరంగాలు)** మండలంలోని తీగారం గ్రామానికి చెందిన కలకోట చిన్నస్వామి మరణించగా వారి పార్థివదేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోపాల్, మాజీ సర్పంచ్స్వామి , మాజీ ఉపసర్పంచ్ అనిల్ కుమార్ స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏం చేశారని సంబురాలు...






-ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా..?
-46వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..
-6 గ్యారెంటీల పేరుతో మోసం చేశారనా..
-ఏ వర్గాన్ని ఆదుకున్నారని వేడుకలు..
-ఆడబిడ్డలకు 2500 ఇచ్చారా..
-నిరుద్యోగులకు భృతి ప్రకటించారా..?
-రైతులందరికీ రుణ మాఫీ చేశారా..?
-అధికారం ఇచ్చిన ప్రజలను ఏడిపిస్తున్నరు..
-అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుండ్రు..
-కాంగ్రెస్ ఏడాది పాలనపై ఛార్జ్ షీట్ విడదల
-మంత్రి ఉన్నా వరంగల్ లో అభివృద్ధి శూన్యం
-బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

**వరంగల్ ప్రతినిధి,03డిసెంబర్, (తరంగాలు):** కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి సంబురాలంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు మంగళవారం చార్జ్ షీట్ రిలీజ్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ.. ఏడాదిలో ఏం సాధించారని కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేసుకుంటున్నారో చెప్పాలన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ.. వేడుకలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఓటు వేసి గెలిపించిన ప్రజల విస్మరించారని చెప్పారు. ఎన్నికల్లో గెలుపు తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీ లిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కుంటిసాకులు చెబుతున్నారని మండిపడ్డారు. 46వేల కోట్ల అప్పులు చేసి సంబురాలు చేసుకోవడానికి సిగ్గుపడాలంటూ ధ్వజమెత్తారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం అంటూ లక్ష 40వేల కోట్లు దుర్వినియోగం చేస్తే.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ అంటూ వేల కోట్ల దుర్వినియోగానికి తెరలేపారని ఆరోపించారు. రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన లేకుండా ఇష్టారాజ్యంగా హామీలిచ్చారని,100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని ఏడాదైనా చేయకుండా.. తామేదో చేసినట్లు సంబురాలంటూ మళ్లీ డబ్బులు వృథా చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను ఉద్ధరిస్తామని హామీలు గుప్పించిందని, ఏడాదైనా ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని గంట రవి ఆరోపించారు. మహిళలకు నెలకు 2500 ఇస్తామని చెప్పి నేటికీ ఆ ఊసే ఎత్తడం లేదని చెప్పారు.ఇక యువతులకు స్కూటీలు



ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు ఎంపీడీఓ కార్యాలయాల చుట్టు చక్కర్లు కొడుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి.. మోసం చేశారన్నారు. గతంలో కేసీఆర్ సైతం యువతను మోసం చేశాడని, ఇప్పుడు కాంగ్రెస్ సైతం అదే కోవాలోకి చేరిందన్నారు.

**-రైతుల ఉసురు తాకుతుంది..**

కాంగ్రెస్ రైతులను నిలువునా మోసం చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఫైర్ అయ్యారు. రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి.. కొంతమందికే చేశారని విమర్శించారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారని, టెక్నికల్ ప్రాబ్లం అంటూ ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక సన్నాలకే బోనస్ అంటూ ఆగం చేశారని మండిపడ్డారు. రైతు బంధు కట్ చేశారని, కాంగ్రెస్ వస్తే తమకు లాభం జరుగుతుందనుకున్న రైతులను నిండా ముంచారని రవికుమార్ ఆరోపించారు.

**-వరంగల్ ను పట్టించుకొని మంత్రి**

వరంగల్ పట్టణం నుంచి కుడాకు భారీగా ఆదాయం వస్తున్నా.. నగరాభివృద్ధిపై దృష్టిపెట్టడం లేదని గంట రవికుమార్ ఆరోపించారు. కుడా నిధులతో కనీస అభివృద్ధి చేయడం లేదన్నారు. కేఎంసీ, ఎంజీఎంలో కనీస వసతులు లేవని మంత్రి కొండా సురేఖ స్థానిక మంత్రి అయి ఉండి కూడా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మంత్రి నెలకొసారి క్యాంపు కార్యాలయానికి వస్తున్నారని, ఆ ఒక్కరోజు ఆమెకున్న కొటరితో కార్యాలయం నిండిపోతోందని, సామాన్యులు సమస్యలు చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. ప్రజలంతా ఆమె గెలిపించి తప్పు చేశామనే భావనలో ఉన్నారని, తమ వద్దకు వచ్చి సమస్యలు చెప్పుకుంటున్నారని అన్నారు. బీజేపీ తరుపున ప్రజల కోసం కొట్లాడేందుకు తామెప్పుడు సిద్ధంగా ఉంటామని చెప్పారు.

**దళితులను విస్మరించిన కాంగ్రెస్ -మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్**

కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి దళితులపై వరాలు కురిపించారని కానీ అమల్లో ఒక్కటి కూడా చూపించలేదన్నారు. ఎస్సీలకు రూ.5లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడన్నారు. పేదలకు ఏం చేయకుండానే విజయోత్సవాలు నిర్వహించడానికి సిగ్గుపడాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుది ఏ కులమో ఎవరికీ తెల్వదని, ఆయన ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ స్థిరపడ్డారని, ఆయనకు దళితుల సమస్యలు తెలియవని ఆరోపించారు.

**గ్యారెంటీల గారడీ..**
**-మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్**

కాంగ్రెస్ గ్యారంటీల గారడీ చేసిందని, 6 అబద్ధాలు 66మోసపు ముచ్చట్లతో అధికారంలోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆరోపించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీల పేరుతో అనేక వాగ్దానాలు సుమారు 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలను ఏడాది కాలంగా అధికార పార్టీ మోసం చేస్తోందని ఆరోపించారు. గతంలో మంజూరైన, ప్రారంభమైన పనులకు మళ్లీ శంకుస్థాపనలు, కొబ్బరికాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, తగిన సమయంలో బుద్ధిచెబుతారన్నారు.

**వరంగల్ పై చిన్నచూపు**
**బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రదీప్ రావు..**

మంత్రి కొండా సురేఖ వరంగల్ ప్రజలను పట్టించుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆరోపించారు. కేసీఆర్ సర్కార్ లో మంత్రిగా ఉన్నప్పుడు ఆయను వరంగల్ కు తీసుకొచ్చి పేదలకు అరచేతిలో స్వర్గం చూపించి మోసం చేశారన్నారు. ఆనాడు ఇచ్చిన హామీలకు నేటికీ అతిగతీ లేకుండా పోయిందన్నారు. నేడు కాంగ్రెస్ నుంచి మంత్రిగా ఉండి మళ్లీ సీఎంను తీసుకొచ్చి ఎన్నెన్నో హామీలిచ్చారని, అవైనా నెరవేర్చాలని మంత్రిని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక తీరు అధికారంలోకి రాగానే మరోతీరుగా మంత్రి వ్యవహారం ఉందని విమర్శించారు. వరంగల్ లో ఒక్క పార్క్ లేదని, కూడళ్లన్నీ అందవిహీనంగా తయారయ్యాయని ఆరోపించారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టిన కొండా సురేఖ కనీసం మౌళిక సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు.వరంగల్ జిల్లా పాదయాత్ర ప్రముఖ్ రత్నం సతీష్ షా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా సహ ప్రముఖ్ జలగం రంజిత్, అసెంబ్లీ ప్రముఖ్ బన్న ప్రభాకర్, టాబేటి వెంకట్, నర్సంపేట ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి పుల్లారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, రాణా ప్రతాప్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జఫర్గడ్ డిసెంబర్ 3(తరంగాలు ):** మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల మరణించగా వారి చిత్ర పటాలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ ఛైర్మెన్లు బిక్షపతి, బ్రమ్మరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజి ఎంపీటీసీ వెంకటస్వామి, శివయ్య, మోహన్ రావు,కృష్ణమూర్తి,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ఎమ్మెల్యేను కలిసిన ఎన్టీఆర్ నగర్ మహిళా అభివృద్ధి కమిటీ



**వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 3,(తరంగాలు)** వర్ధన్నపేట నియోజకవర్గం 14 డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామం చెందిన మహిళ అభివృద్ధి కమిటీ మంగళవారం బాలాజీ నగర్ జంక్షన్ వద్ద పౌంటిన్ అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజును ఇటీవల నూతనంగా ఎన్నుకోబడ్డ ఎన్టీఆర్ నగర్ మహిళా అభివృద్ధి కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి బొకే ఇచ్చారు అధ్యక్షురాలుగా పిట్ట సరస్వతి,ఉపాధ్యక్షురాలు,ఎండి నజీమా,బొల్లె ప్రభావతి, ప్రధాన కార్యదర్శిగా పొడి శెట్టి అన్నపూర్ణ,సహాయ కార్యదర్శిగా నరికే కవిత, ఆకుల వనజ,కోశాధికారిగా మారుపాటి ఎలేంద్ర,ముఖ్య సలదారులుగా సకినాల రమ, కార్యవర్గ సభ్యులు గడ్డం రాజమణి,నీరటి లత, యాదమ్మ,ప్రభావతి,లక్ష్మి ఎండి శైజాజి,ఎండి యాకుబి, భూతం రజిత తోపాటు పలువురు కలిశారు.

## మహా పడిపూజలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు

**తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 03(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజలో పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీర్వాదం తీసుకున్న ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మాలదారులకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరిసంహ స్వామి దేవాలయం వారి చారిత్రక నిర్ణయం



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 03(తరంగాలు) :** తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరిసంహ స్వామి దేవస్థానంవారు చారిత్రక నిర్ణయంగా అయ్యప్ప స్వామి మాలదారులకు మొట్టమొదటి సారిగా తేదీ:11.12.2024 బుధవారం రోజున ఉదయం 6గంటలకు స్వామి వారి గిరిప్రదక్షణను ప్రారంభిస్తున్నారు. గిరిప్రదక్షణ అనంతరం ఈ ఒక్కరోజు ఉదయం 7గంటల నుండి 8.45వరకు స్వాములందరికి ప్రత్యేకంగా గర్భాలయ దర్శనంతో పాటు, ప్రత్యేక ప్రసాదం అందిస్తున్నారు. కావున ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని ఆలయ కార్యనిర్వహణాధికారి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## పొట్టకూటి కోసం వెళ్ళి కానరాని లోకాలకు



**చెన్నూరు, డిసెంబర్ 03. (తరంగాలు)** పొట్టకూటి కోసం వెళ్ళి ప్రమాదప్రమాదవశత్తు చెరువులో పడి ఒకరు మృతి చెందిన ఘటన చెన్నూరు పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, పట్టణానికి చెందిన పందుల రమేష్(35) అనే వ్యక్తి వృత్తి రిత్యా కూలీ పనితో పాటు ఉదయం పూట తామర పూలు అమ్ముతూ జీవనం సాగిస్తుండగా, మంగళవారం రోజున ఉదయం తామర పూల కోసం పెద్ద చెరువులోకి వెళ్లిన క్రమంలో ప్రమాదవశాత్తు కాళ్లకు చెట్ల వేర్లు చుట్టుకుని నీట మునిగి మరణించాడు. మృతునికి భార్య, ముగ్గురు సంతానం కలిగి ఉన్నారు. ప్రమాద వార్త తెలియగానే బట్టి గూడెంలో విషాదఛాయలు అలముకున్నాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం





**-వరి ధాన్యం కుప్పలను పరిశీలించి,రైతులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు**

**-వ్యవసాయ మార్కెట్ ను ఆకస్మిక తనిఖీ**



**వర్ధన్నపేట ప్రతినిధి ,03డిసెంబర్,(తరంగాలు):** ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల కళ్ళల్లో ఆనందం నింపుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలోని వర్ధన్నపేట మార్కెట్ ప్రధాన కార్యాలయ ఆవరణలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేసి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా సన్న వరి ధాన్యం క్వింటాల్ కు 500 బోనస్ ను మూడు రోజుల్లోనే నేరుగా రైతు ఖాతాలో జమ చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని,మాట ప్రకారం క్వింటాకు 500 రూపాయల బోనస్,మద్దతు ధర వస్తుందా లేదా అని ప్రతి ఒక్క రైతుని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు ఏక కాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడమే కాక 500 రూపాయల బోనస్ అందజేస్తూ దేశంలోనే రికార్డ్ సృష్టించిందని అన్నారు.సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు.రైతులు దళారులును నమ్మి మోసపోకుండా మార్కెట్ లో ప్రభుత్వం నిర్ణయించిన విధివిధానాలను పాటిస్తూ మద్దతు ధర పొందాలన్నారు.అలాగే రైతులకు ఏ సమస్య ఉన్నా తన డయల్ యువర్ ఎమ్మెల్యే నంబర్ 8096107107 కు ఫోన్ చేసి సమస్యను తెలియజేస్తే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,డైరెక్టర్లు కత్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,రాష్ట్ర మైనారిటీ నాయకులు మహ్మద్ చోటు, నాయకులు పోశాల వెంకన్న గౌడ్,శ్రీపాద సతీష్, దాడి యాదగిరి,అక్బర్,పత్రి భాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్,సైన్స్ ఫేర్ కు ఎంపికైన ఏకశిల విద్యార్థులు





**ఐనవోలు,03డిసెంబర్,(తరంగాలు):** హనుమకొండ జిల్లా విద్యా శాఖ నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్ స్పైర్,సైన్స్ ఫేర్ పోటీలలో ఐనవోలు మండలం, ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న ఏకశిల సి.బి.ఎస్.ఇ. అండ్ స్టేట్ స్కూల్స్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి,రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్,సైన్స్ ఫేర్ పోటీలకు ఎంపికయ్యారని ఏకశిల విద్యా సంస్థల అధినేత డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి విజేతలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాతావరణంలో గాలి ఎలా వ్యాపించి ఉందో,మనిషి నిజ జీవితంలో సైన్సు కూడా అలా ఉందని,ఇది సైన్స్ అండ్ టెక్నాలజీ యుగమని,సైంటిఫిక్ కోణంలో విద్యనార్జించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం తేదీ 28 నుండి 30 నవంబర్ వరకు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్,సైన్స్ ఫేర్ పోటీలలో వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల నుండి అనేక విభాగాలలో సుమారు ఐదు వందల ప్రాజెక్టులు పోటీ పడగా,రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ పోటీలకు ఎంపికైన ఏకశిల విద్యార్థిని కె జెస్సి 8వ తరగతి ప్రదర్శించిన ఎ గ్లోవ్ ఫర్ వుమెన్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్, జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో 8వ తరగతికి చెందిన ఎన్ రీతిక సింపుల్ డ్రైనేజ్ సిస్టమ్ ప్రాజెక్ట్ తో ప్రథమ స్థానం సాధించి,రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా,10వ తరగతికి చెందిన ఎ సాయిరాం మ్యాతమెటికల్ మాడలింగ్ ప్రాజెక్ట్ తో జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో ద్వితీయ స్థానం సాధించారు. ప్రిన్సిపాల్ ఎండి బాబా ప్రసంగిస్తూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఆధునిక ప్రయోగశాలలు ఏర్పాటు చేసి,నిష్ణాతులైన అధ్యాపకులచే శాస్త్రీయ విధానాలని బోధింపచేస్తున్నామని,రాబోయే నవ భారతావనికి యువ సైంటిస్టులుగా తయారుచేయాలనే సంకల్పంతో ముందుకు వెల్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె రవి కిరణ్, గైడ్ టీచర్స్ గుర్రం రమేష్,ఎస్. కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## అత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ మంజూరు కొరకై వినతి పత్రం అందేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 03(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్ లేక మండల ప్రజలు(రోగులు) తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకీ వినతి పత్రం అందచేసిన కాంగ్రెసు పార్టీ నాయకులు దీనికి వారు సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో నియోజవర్గంలో మొదటిగా ఆత్మకూరు(ఎం) ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్, నాయకులు కట్టేకోల హన్మంతు,భాషాబోయిన పాపయ్య, మామిడి మోహన్ రెడ్డి,బత్తిని ఉప్పలయ్య, ఎద్దు వెంకన్న,తవిటీ వెంకటేశ్వర్లు, కానుకుంట్ల యాదగిరి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్ గౌడ్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధానకార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, నాతి రాము, దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల పైన కళాబృందంచే ప్రజలకు అవగాహన





**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 03(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గము ఆత్మకూరు(ఎం) మండలంలోని మొరిపిరాల, ఆత్మకూర్ టౌన్, మరియు పల్లెర్ల గ్రామలలో మంగళవారం రోజు సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల ద్వారా అమలవుతున్న స్కీములను నాట్యము మరియు పాటల ద్వారా ప్రజల్లో చైతన్య పరుస్తూ,అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు ఏమ్.డి జహంగీర్, మందుల కృష్ణ,సూది లావణ్య, తాటిపాముల శంకర్, ఎర్ర చరణ్ రాజ్, గొల్లపల్లి కిట్టు, ఉప్పల శంకరయ్య, భూపతి సిద్ధులు, వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 03(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన పలువురి లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం రోజు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్ నాయకులు ముద్ధసాని సిద్ధులు,ఎద్దు వెంకన్న, బత్తిని ఉప్పలయ్య,తవిటీ వెంకటేశ్వర్లు,కానుకుంట్ల యాదగిరి,యూత్ కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు గుండెగాని కిరణ్ గౌడ్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధానకార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, నాతి రాము,దిగోజు భరత్,కట్టేకోల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిపుణుల బృందానికి వరద నష్టం వివరణ






**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాకు విచ్చేసిన ఇటీవలి వరద నష్ట అంచనా నిపుణుల బృందానికి వరద తీరు,చేపట్టిన చర్యలు,నష్టం వివరాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్,నిపుణుల బృందంతో కలిసి సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...**

జిల్లాలో ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 1 వరకు సంభవించిన భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి అని తెలిపారు. 229 గ్రామాలలో,42 పట్టణ ప్రాంతాల్లో 53 వేల 430 మంది జనాభా ప్రభావితమయ్యారని, 59 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసి 9516 మందిని శిబిరాలకు తరలించడం జరిగిందని తెలిపారు. 6 మంది ప్రాణాలు కోల్పోగా,ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున 30 లక్షల ఎక్స్గ్రేషియాను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందన్నారు. 15 వేల 258 ఇళ్లు దెబ్బతిన్నాయని, ఇంటికి జరిగిన నష్టానికి గాను 16 వేల 500 లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లించినట్లు తెలిపారు. పంట, ఆస్తి, జంతు, మత్స్య సంపద, పాఠశాల,ఆసుపత్రి భవనాలు,విద్యుత్, మౌలిక సదుపాయాల,నీటిపారుదల వనరులు, తదితర వాటికి నష్టం జరిగిందని, వివిధ శాఖల పరిధిలో 672.78 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్లు తెలియజేసారు. సమావేశంలో సిబిఆర్ఐ డైరెక్టర్ ఆర్. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, 17 సభ్యుల బృందం పిడిఎన్ఏ (పోస్ట్ డిజాస్టర్ నీడ్స్ అసెస్మెంట్) కొరకు వచ్చినట్లు తెలిపారు. నష్టం ఎంత జరిగింది, రికవరీ ఎంత అవసరం, పునర్నిర్మాణం కు ఎంత అవుతుందనే అంచనా చేయడానికి వచ్చామన్నారు. వివిధ జిల్లా అధికారుల నుండి నష్టం వివరాలు సేకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయనున్నామని తెలిపారు. అధికారులు సమగ్రమైన, స్పష్టమైన నివేదిక ఇవ్వాలని, నివేదికలు క్షేత్ర పరిశీలనల ప్రకారం సహాయానికి నివేదిక రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## 6 పథకాలు66 మోసాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





**ఆలేరు ఆర్సీ,డిసెంబరు 03(తరంగాలు) :** నేడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బీజేవైఎం ఆధ్వర్యంలోబైక్ ర్యాలీ ఆత్మకూరు(ఎం),తుక్కాపురం,కూరెళ్ళ,ఖప్రాయపల్లి గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాత్ర సహ ప్రముఖ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీ కారి కృష్ణ విచ్చేసి మాట్లాడుతూ2023 ఎన్నికలముందు 6హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా రోజుకో మాట మాట్లాడుకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఆత్మకూరు(ఎం)మండలానికి గత పాలకులు నేటి పాలకులు బునాదిగాని కాలువని పూర్తిచేయకుండా ఇక్కడ మోసం చేస్తున్నారు. ఇక్కడే ప్రజలు స్థానిక ఎన్నికలలో బీజేపీ పటము కట్టి తగిన బుద్ధి చెపుతారు. ఈ కార్యక్రమంలొ మండల అధ్యక్షులు గజరాజ్ కాశినాద్, బీజేపీ జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి, బొట్టుఅబ్బయ్య, బొట్టు కిష్టయ్య, దయ్యాలా కుమారస్వామి, బండారు సత్తనారాయణ, నాగం సతీరెడ్డి, సైరెడ్డి చంద్రారెడ్డి, పైళ్ళ ప్రశాంత్, మేడి సాగర్, సుదగాని శ్రీహరి, లోడి వెంకటేష్, బూడిద నరసింహ, కోలా ప్రవీణ్, యాసా వెంకటరెడ్డి, సాయి, మధు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం వేడుకలు



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 03,(తరంగాలు):** మిర్యాలగూడ లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం వేడుకలను వికలాంగుల హక్కుల పోరాట సమితి యు పి హెచ్ ఎస్ ఎండి అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ ఎండిఓ రమేష్ రాష్ట్ర వికలాంగుల ఉపాధ్యక్షులు వెంకన్న యాదవ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ కంపెనీలో పోలగాని వెంకటేష్, రాజూరి సైదులు తో కలిసి కేక్ కట్ చేశారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వికలాంగుల పింఛన్ 6000, వికలాంగులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని అన్ని రంగాలలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని వారన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హౌ మచ్ కార్డ్ మాట్లాడుతూ వికలాంగులకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించాలని వికలాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మధు సైదులు వెంకన్న రవి మహేష్ చారి సోమయ్య రామారావు మదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**పెనుగొండ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు శ్రావణ్**



**కేసముద్రం,డిసెంబర్ 3, (తరంగాలు)** తెలంగాణ మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన శ్రీకాంతాచారి త్యాగం మరువలేనదనీ పెనుగొండ విశ్వకర్మ యువజన సంఘం అధ్యక్షుడు కొండగూడురు శ్రావణ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియాలో ఉన్నతచదువులు చదివిన శ్రీకాంతాచారి ఉద్యమంలో క్రీయాశీలక పాత్ర పోషించారన్నారు. 4కోట్ల తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం శ్రీకాంతాచారి పెట్రోల్ పోసుకొని అమరుడయ్యాడని,ఆయన త్యాగంతో మలిదశ ఉద్యమం ఉగ్రూతలూగిందని,ఎంతోమందిని కదిలించిందన్నారు. తద్వారా సబ్బండ వర్గాలు తెలంగాణకు జైకొట్టాయన్నారు. అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని గుర్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సారధి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధం

**ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రి తుమ్మల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** అటు సారధి నగర్ ప్రజలకు,ఇటు మామిళ్లగూడెం ప్రజలకు ఇబ్బంది కలగకుండా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేశారు. మంత్రి తుమ్మల సూచన మేరకు బ్రిడ్జిని ఖమ్మం పురపాలక సంస్థ మేయర్ నీరజ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్,సాదు రమేష్ రెడ్డి ,స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం నగరం సారధి నగర్ మామిళ్ళగూడెం లను అనుసంధానించే రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధమైంది .దాదాపు నాలుగు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్య రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో పరిష్కారానికి మార్గం సుగమమైంది .పనులు పూర్తి కావడంతో ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ నీరజ ,ఖమ్మం నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రం బాలగంగాధర్ తిలక్, సాదు రమేష్ రెడ్డి ,స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు ,బోడేపూడి రంజిత్ కుమార్ ,నాళం సతీష్ ,సింగం అంజయ్య ,బొజండ్ల సత్యనారాయణ , ఎస్.కె రాజి,తుపాకుల మధు,దయాల నాగేశ్వర్ రావు ,సిహెచ్.శ్రీనాధ్ ,రేగు లింగ స్వామి,శివ,ఎస్.కె.జహీర్,మన్నె ఉపేంద్రరావు ,అల్లె సాయి కిరణ్ తదితరులు బ్రిడ్జిని పరిశీలించారు. త్వరలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు బ్రిడ్జిని ప్రారంభించనున్న నేపథ్యంలో తుమ్మల సూచన మేరకు పనులను మేయర్,కాంగ్రెస్ నాయకులు,కార్పొరేటర్లు పరిశీలించారు. పనులు పూర్తయిన నేపథ్యంలో ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

## బఫర్ జోన్ లో ఉన్న బహుళ అంతస్థుల నిర్మాణం కూల్చివేయాలి




**చెన్నూర్, డిసెంబర్ 03 (తరంగాలు)** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి సంబంధించిన ఊరు మందమర్రి చెరువులోని బఫర్ జోన్ ఏరియాలో తవక్కల్ పాఠశాల బహుళ అంతస్తుల నిర్మాణాన్ని నిబంధనలకు విరుద్ధంగా 30 mt ల లోపు నిర్మించారని బఫర్ జోన్ లో ఉన్న ఆ బహుళ అంతస్తుల నిర్మాణాన్ని కూల్చివేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ గారికి అదేవిధంగా చీఫ్ మినిస్టర్ ఆఫీస్ (CMO) కార్యాలయం లో ఫిర్యాదు చేయడం జరిగిందని, మందమరి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి నయీం తెలిపారు.

## శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 03(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండల కేంద్రంలోని మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాలర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నివాళులు



**జఫర్గడ్ డిసెంబర్ 3(తరంగాలు):** ఖీలాషాపూర్ గ్రామానికి చెందిన జనగాం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఘునాథ పల్లి మండలం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె రమేష్ గుండెపోటుతో మరణించగా వారి పార్థివ దేహనికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులుకు ప్రగాఢ శానుభూతి ప్రకటించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య .వారితో పాటుగా అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 03 (తరంగాలు)** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి సబిత గారు హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు బోనాసి రామచందర్, శ్యాం ప్రసాద్ రావు, మధుసూదన్ రావు, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిడ్డ శ్రీకాంతాచారి మరణం తోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది........

లింగం గౌడ్



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 03(తరంగాలు):** మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మబలిదానంతో ఊపిరులూది ఉద్యమం ఎగిసి పడేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు.శ్రీకాంతాచారి 15 వర్ధంతిని పురస్కరించుకొని అయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఉవ్వెతున్న సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు.ఆనాడు ఆ మహనీయుడు ఆత్మబలిదానంతో తెలంగాణ సమాజమంతా ఉవ్వెత్తున ముందుకు కదలి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయన మనం తోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏంబీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్, తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జనసేన నాయకులు బండి నరేష్, గోద రవీందర్

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల

**చెన్నూర్, డిసెంబర్ 03. (తరంగాలు)** చెన్నూర్ పట్టణ బీజేపీ కార్యాలయంలో చెన్నూర్ నియోజకవర్గ స్థాయి బీజేపీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిలుగా బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ ఆరుముళ్ళ పోషం, చెన్నూరు నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, దీక్షితులు, రావడం జరిగింది. అదే విధంగా, రాష్ట్ర మరియు జిల్లా పార్టీ సూచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో వైఫల్యాలపై ఛార్జ్ షీట్, విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నగునూరి వెంకటేశ్వర గౌడ్, ఆరు ముళ్ళ పోషం, అక్కల రమేష్, మరియు జాడి తిరుపతి, మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఈ డిసెంబర్ 7తో సంవత్సర కాలం పూర్తవగా గత ఎన్నికల్లో ఏవైతే 6 హామీలు ఇచ్చారో ఆ హామీలల్లో ఏ ఒక్క హామి కూడా సరిగా నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ ఈ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరకాలం పబ్బం గడుపుతూ వచ్చిందని, మళ్లీ ఏదైతే ఆరు హామీలు అని చెప్పారో 6 హామీలు కాస్త 66 మోసాలుగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ వచ్చింది. అని గుర్తు చేశారు, మళ్లీ స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి





గడ్డం వివేక్ వెంకటస్వామి, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు గ్రామాలైనటువంటి పరివాహక ప్రాంతాలకు కరకట్ట కట్టిస్తానని చెప్పడం జరిగింది అది ఇప్పటివరకు కూడా కనీసం కొబ్బరికాయకు కూడా నోచుకోలేని స్థితిలో ఉందని తెలియజేయడం జరిగింది. మరియు చెన్నూరు నియోజకవర్గంలో, సిరామిక్ ఫ్యాక్టరీలు, కట్టి ఇక్కడ ఉన్న యువతకు 40,000 ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ఇప్పటికీ సంవత్సరకాలం దాటిపోయిందని గుర్తు చేయడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యేగా ఒక సంవత్సర కాలంలో చెన్నూరు పట్టణంలో గాని, చెన్నూరు నియోజకవర్గంలో గాని, ఏ ఒక్క కొత్త అభివృద్ధి పనుకైనా శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టలేదని గుర్తు చేయడం జరిగింది. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ గారు ఇవి అన్ని దృష్టిలో పెట్టుకొని మీరు ఏదైతే గత అసెంబ్లీ ఎన్నికల్లో హామీలు ఇచ్చారో వాటిని ఈ తెలంగాణ ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు మరియు జైపూర్ మండల ఇన్చార్జి కొండపాక చారి, మందమర్రి పట్టణ ఇన్చార్జి సంజీవ్, చెన్నూరు పట్టణ ప్రధాన కార్యదర్శిలు గర్రెపల్లి వెంకట నరసయ్య, కౌన్సిలర్ తుమ్మ శ్రీపాల్, పట్టణ 2 వార్డు కౌన్సిలర్ కమ్మల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు రాజేష్, పట్టణ కిసాన్ మోర్చ అధ్యక్షులు మద్ద మధు, కొరకొప్పుల వంశి, చెన్నూరు రూరల్ బిజెపి ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్ గౌడ్, బీజేవైఎం నాయకులు తోట సాయికృష్ణ, చెన్న శ్రీకాంత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మండలం లో దొడ్డు రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెంచాలి



**-లేనియెడల ఎమ్మెల్యే కాంపు కార్యాలయం ముట్టడి చేస్తాం**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం వైరా:-** వైరా మండలం లో ఇరవై వేల ఎకరాల్లో వరి పంట సాగు అయితే దాని లో తొమ్మిది వేల ఎకరాల్లో దొడ్డు రకాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైరా మండలం లో ఏర్పాటు చేసిన 21 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రెండు మాత్రమే దొడ్డు రకాల ధాన్యం కొనుగోలు కి అవకాశం ఉందని దీన్ని వల దొడ్డు రకాల ధాన్యం రైతులు అతి తక్కువ ధరకు అమ్ముకునే స్థితికి వచ్చిందని, దొడ్డు రకాల కొనుగోలు కేంద్రాలు పెంచాలని,గత ఇరవై రోజుల క్రితం రైతులు వైరా ఎమ్మెల్యే రాందాసు నాయక్ దృష్టి కి తీసుకువచ్చిన వ్యవసాయ శాఖ స్పందించలేదని,కొనుగోలు కేంద్రాలు పెంచాకపోతే వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రైతులను కదిలించి ముట్టడి చేస్తామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు లోపు కూడా పూర్తిస్థాయిలో కాలేదు అన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో సర్వే నిర్వహించి రైతులు నుంచి అభిప్రాయాలు సేకరించాలని నిర్ణయించారు రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు,మండల అధ్యక్షులు మేడా శరబంధి,జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, బాణాల శ్రీనివాసరావు, ఎస్ కె జానిమీయా, సంక్రాంతి నర్సయ్య, కొంగర సుధాకర్, యనమద్ది రామకృష్ణ,వడ్లమూడి మధు, ఎస్ కె మజీద్, బి రెహెన తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ డిమాండ్**




**కేసముద్రం, డిసెంబర్ 3, (తరంగాలు)** మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ హాజరై మాట్లాడుతూ మండలంలో 33 గ్రామాలలో గత ఆరు నెలలుగా పెండింగ్ వేతనాలు చెల్లించకుండా ఉపాధి అధికారులు కూలీల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని,తక్షణమే కూలీలకు పేమెంట్స్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మండల ఉపాధి అధికారుల మౌఖిక ఆదేశాలతో ఎన్ ఎం ఎస్ ఊరందరికీ ఒకే రీతిన వేయటంలతో కూలీల వేతనాలు రాకుండా పోయాయని అన్నారు.జూన్, జూలై మాసం నుంచి కూలీలకు పేమెంట్స్ రాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.ప్రతి గ్రామంలో 200 మంది నుండి 800 మంది వరకు కేసముద్రం మండలంలో ఉన్నారని తెలిపారు .గ్రామాల వారిగా పెండింగ్ బిల్లులు ఇవ్వని ఎడల గ్రామ గ్రామాన కూలీలని కదిలించి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం నుండి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కావాట్టి నరసయ్య ,గోడిశాల వెంకన్న,బండి దర్గయ్య ,సూర్ణం ఉప్పలయ్య, గంధసిరి వెంకటేష్ ,బెజ్జం ఉపేందర్, మల్లూరు సారయ్య, బుద్ధారపు నరసమ్మ, పడాల సునీత, భద్రమ్మ తదితరులుపాల్గొన్నారు

# పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేఇమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం విజయవంతంగా ముగిసిన సందర్భంగా రాష్ట్రం మొత్తం ప్రజా పాలన విజయోత్సవాలు చేపట్టడం జరుగుతున్నది.అందులో భాగంగా మంగళవారం పాల్వంచ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది మున్సిపల్ సిబ్బంది, కార్యకర్తలు,పారిశుద్ధ్య సిబ్బంది ల ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలో స్వచ్ఛ ర్యాలీలు నిర్వహించారు. మున్సిపాలిటీలో హెల్త్ క్యాంప్ నిర్వహించి సిబ్బందికి వైద్య చికిత్సలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.స్వచ్ఛ ర్యాలీలో హెల్త్ క్యాంపుల ను కొత్వాల ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ...అన్ని వర్గాల ప్రజల బాగోగుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపట్టడం




జరిగిందన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన 6 గ్యారంటీ లు అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని కొత్వాల అన్నారు.మెప్మా కార్యకర్తలు మహిళలతో ఆడిన కొత్వాలఈ సందర్భంగా మెప్మా కార్యకర్తలు మహిళలు ఏర్పాటు చేసిన సంబరాలలో కొత్వాల మహిళలతో కలిసి నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.సుజాత,డి.ఈ కే.స్వరూప రాణి, మేనేజర్ లోగాని సత్యనారాయణ,డిఎం సి.రాజేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఫరీద్, ఏఈ రాము, డాక్టర్లు చైతన్య, సత్య ప్రసన్న, బషీర్, నగేష్, కాంగ్రెస్ నాయకులు ఎర్రం శెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, వై వెంకటేశ్వర్లు,డిష్ నాగేశ్వరరావు,సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం,వీసంశెట్టి పూర్ణచందర్రావు,పాకలపాటి రోశయ్య, కాపా శ్రీను,కాపర్తి వెంకటాచారి,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి.



**రామన్నపేట్ డిసెంబర్ 03 (తరంగాలు)** రామన్నపేట మండల కేంద్ర ఇంటింటా సిపిఎం ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు. టౌన్ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ మాట్లాడుతూ, ఈనెల15.16.17.చౌటుప్పల జరిగే యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ. మహాసభలను జయప్రదం చేయాలని, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటాలే మార్గమని. సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత గ్రామాలలో డ్రైనేజీ సమస్య నీటి సమస్య సి సి రోడ్లు అస్తవ్యస్తంగా ఉందన్నారు తక్షణమే, పంచాయతీ ఎన్నికలు నిర్వహించి నిధులు కేటాయించేంతవరకు పోరాటాల శరణ్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, బావండ్ల పెల్లి బాలరాజు ,ఆముద ఆంజనేయులు, బోళ్ల వెంకన్న, గంజి అశోక్, అప్పం సంతోష్, పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# ఘనంగా శ్రీకాంతాచారి కి నివాళులు



కేసముద్రం, డిసెంబర్ 3, (తరంగాలు)
తెలంగాణ మలిదశ ఉద్యమకారులు దాసోజు శ్రీకాంతాచారి 15 వ వర్ధంతిని సందర్భంగా కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కేసముద్రం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పి.సి.సి. సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి శ్రీకాంతాచారి ఆత్మ బలిదానం కీలక సంఘటనగా మారిందని,తెలంగాణ ఉద్యమాన్ని తీవ్రం చేసిందని తెలిపారు.మండల ఉద్యమకారుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మాంకాల కట్టమల్లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి,10 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని తెలిపారు.మండల ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం తన జీవితాన్ని త్యాగంచేసిన గొప్ప వీరుడని , మంటల్లో కాలిపోతూ తెలంగాణ నినాదాన్ని విడవని త్యాగశీలి అని, శ్రీకాంతాచారి ఆత్మబలిదానం మరియు కేసముద్రం మణుగూరు ప్యాసింజర్ దహన ఘటనలు తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పియాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ మాజీ అధ్యక్షులు మోడెం రవీందర్ గౌడ్,కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ భట్టు శీను,విద్యార్థి,యువజన జెఎసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్,తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు బాణాల నాగరాజు,కొలిపాక వెంకన్న,చిట్యాల వీరన్న, బాలు మోహన్,వేం నరసింహారెడ్డి,సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్,సాంస్కృతిక విభాగం కళాకారుడు వంగాల అశోక్,గాండ్ల మలేందర్, సామల లక్ష్మీనారాయణ, వెంకట రమణ, నాగరబోయిన చంద్రకళ పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై బెల్టులు అందజేసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు



కేసముద్రం, డిసెంబర్ 3, (తరంగాలు)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పెనుగొండ కు చెందిన 150 మంది విద్యార్థులకు రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు మడుపు రవీందర్ సుమారు 15 వేల రూపాయల విలువగల టై ,బాడ్జ్,బెల్ట్ లను అందజేశారు.అదేవిధంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఐ. డి కార్డ్స్ కూడా అందించారు.ఈ సందర్భంగా దాత రవీందర్ మాట్లాడుతూ మా కన్న బిడ్డల కంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై ఉన్న మమకారంతో టై, బెల్టు,ఐ.డి కార్డ్స్ అందించినట్లు తెలిపారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యలతో భవిష్యత్తు నిర్మించుకోవాలి అని సూచించారు.ఈ సందర్భంముగా పాఠశాల,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,దాత రవీందర్ కు కృతజ్ఞతలు తెలియచేస్తూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి,గ్రామ పెద్ద ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అంజయ్య, గురునాథరావు, వెంకటగిరి, భాస్కర్, సత్యం, శ్రీనివాసరావు, రవికుమార్,భీముడు, కిషన్,మల్లేశం,వీరేందర్,భాగ్యలక్ష్మి,సి ఆర్ పి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత





**-జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటి**





హైదరాబాద్ డిసెంబర్ 03 (తరంగాలు)
"పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, ప్రకృతి వనరులు కలుషితం కాకుండా చర్యలు చేపడుదాం! హైదరాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి జే.వెంకటి అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, ప్రకృతిని కాపాడుకోవాలన్నారు,వనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాలని డాక్టర్ జే.వెంకటి అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ కలుషిత నివారణ దినోత్సవం కార్యక్రమంలో మాట్లాడుతూ, మానవులు కలుషిత వాతావరణం నకు కారణమవుతున్నారని, జీవ వైవిధ్యము మధ్య అపారమైన అసమానతలు ఏర్పడుతున్నాయని, దీని మూలంగా మనుషులు జంతువులు విపరీతమైన ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని, భవిష్యత్తు తరాలకు ఇది అనర్థాలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేసినారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి అన్నారు,డీజిల్ పెట్రోల్ వాహనముల వినియోగం ద్వారా వాతావరణం కాలుష్యం అవుతుందని, నిలువలు తగ్గి పెట్రోలు డీజిల్ కొరత ఏర్పడుతుందన్నారు. పర్యావరణంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని, చెట్లను నరికి వేయవద్దని అడవులను అడవులను సంరక్షించాలని కోరారు.మానవ, జంతు వ్యర్థాలను శాస్త్రీయంగా పర్యావరణ హానికలుగాకుండా పారవేయాలి అన్నారు.ప్లాస్టిక్ వస్తువుల, సంచులు వినియోగము తగ్గించాలని, వస్త్ర సంచులను వాడాలన్నారు.విద్యుత్తు వినియోగము అవసరం మేరకే ఉపయోగించాలని, విద్యుత్ వాహన పర్యావరణముపై, వాతావరణ కలుషితముపై ప్రతి విద్యార్థికి అవగాహన కల్పించి, ఆచరించుటకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బందిచే ప్రపంచ కాలుష్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేయించినారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఆశ్రిత రెడ్డి, కార్యాలయం పరిపాలనాధికారి శ్రీ సునీల్ కుమార్, గణాంక అధికారి మహమ్మద్ ఒమర్ బీన్ సలేహ్, డిప్యూటీ మీడియా అధికారి అంజయ్య గౌడ్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు,

# కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో గుమస్తాల మెరుపు సమ్మె



కేసముద్రం,డిసెంబర్ 3, (తరంగాలు)
తమ డిమాండ్లను అమలు చేయాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ గుమస్తాలు మంగళవారం మెరుపు సమ్మెకు దిగడం జరిగింది.ఇటీవల వ్యాపారస్తులు గుమస్తాల మధ్య జరిగిన చర్చలు విఫలం అవడంతో సమ్మెకు దిగడం జరిగిందని తెలిపారు.వ్యవసాయ మార్కెట్లో రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మరియు ఎస్సై మురళీధర్ రాజ్ జోక్యం చేసుకొని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో మరియు గుమస్తాల సంఘం ప్రతినిధులతో చర్చించి గుమస్తాల డిమాండ్లను నెరవేరుస్తామని తెలియజేయడంతో ఇవ్వడంతో గుమస్తాలు సమ్మె విరమించి యధావిధిగా విధులలో హాజరయ్యారు.

# అప్పు ఇచ్చిన వ్యక్తి దారుణ హత్య



డిసెంబర్ 03 (తరంగాలు) హయత్ నగర్,
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భాగ్య లత లో మంగళ వారం డబ్బుల విషయంలో గొడవ జరిగి కాశీరావు అనే వ్యక్తి హత్య కు గురైన సంఘటన జరిగింది. ఈ సంఘటన కు సంబంధించి హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ తెలిపిన సమాచారం ప్రకారం శేఖర్ అనే వ్యక్తికి మృతుడు కాశీరావు 4 లక్షల రూపాయల అప్పు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే అప్పు విషయమై కాశీరావు శేఖర్ ఇంటి పై అంతస్తు లోకి వెళ్లిన సమయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఇద్దరూ ఒకరినొకరు కొట్టుకున్నారు, ఇదే క్రమంలో కాశీరావు హత్య జరిగినట్లుగా అనుమానిస్తున్నామని సిఐ నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ హత్య సంఘటన పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# త్రిఫ్ట్ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తాం, సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తాం

**-ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో రాజ్ గోపాల్ రెడ్డి**

**-పేదలకు మంచి చేస్తుంటే ,ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే కేటీఆర్, హరీష్,కవిత జీర్ణించుకుంటలేరు.**

**-10 సంవత్సరాలలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెస్తున్నాం**

**-అప్పులకు వడ్డీ లు కడుతూనే హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం**



చౌటుప్పల్ డిసెంబర్ 03 (తరంగాలు)
యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో చేనేత,జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు . చేనేత సమస్యలపై పోరాటం తోటే నా రాజకీయ రంగ ప్రవేశం జరిగిందని, చేనేత అన్నలకు నాకు అవినాభావ సంబంధం ఉందన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడి నేతన్నలకు 350 కోట్ల రుణమాఫీ చేయించాను. తెలంగాణ ఉద్యమంలో అణగారిన వర్గాలు, పేదలు,నిరుద్యోగులు, రైతులు ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ ఉద్యమంలో స్వయంగా పాల్గొని కులాలకు, మతాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమాన్ని చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని, తెలంగాణ ఒక పార్టీదో, ఒక కుటుంబంతో కాదని, ప్రజా ఉద్యమం ద్వార తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నామని గుర్తు చేసారు.గత పది సంవత్సరాల కాలంలో చేనేత కార్మికులకు న్యాయం జరగలేదన్నారు.పది సంవత్సరాలు కే.సి.ఆర్ కి అధికారం ఇస్తే ప్రజలకు ఏం చేసారు.పేదలకు మంచి చేస్తుంటే ,ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే కేటీఆర్, హరీష్,కవిత జీర్ణించుకుంటలేరు. గత ప్రభుత్వాలు చేనేత కార్మికుల్ని చేనేత రంగాన్ని కేవలం ఓట్ల కోసం వాడుకున్నారే తప్పా నిజమైన ప్రేమ చూపించలేదన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు చేనేతక సంఘాలకు ఎన్నికలు కూడా నిర్వహించకుండా సంఘాలను నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం అన్ని రంగాలను అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని, వాటి నుండి కోలుకోవడానికే ప్రభుత్వానికి సమయం పడుతుందని, గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తే , కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులకు మిత్తి కడుతూ పథకాలను కొనసాగిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నేతన్న లకు రుణమాఫీ చేయిస్తా. త్రిఫ్ట్ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తాం, సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తాం. చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది.

# కొంపల్లి సిసిఐ కొనుగోలు కేంద్రంలో రైతులతో కలిసి ధర్నా చేసిన గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు



మునుగోడు డిసెంబర్ 03 (తరంగాలు)
కొంపల్లి సిసిఐ కొనుగోలు కేంద్రంలో రైతులంతా కలిసి ధర్నా చేపట్టడం జరిగింది,ఈ సందర్భంగా కొంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు అన్యాయం జరుగుతే సహించమంటూ పత్తి మిల్లు కాంట్రాక్టర్ ని హెచ్చరిస్తూ రైతుల యొక్క పత్తి కటింగ్ పెట్టకూడదని హెచ్చరించారు, ప్రభుత్వ అధికారులు కూడా వెంటనే స్పందించి రైతులకు అన్యాయం జరిగితే మిల్లు కాంట్రాక్టర్ పై తగ్గిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలను సహాయ పరికరాలను అందచేసిన ఎమ్మెల్యే గాంధీ




**శేరిలింగంపల్లి డిసెంబర్ 03 (తరంగాలు)** ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి హిల్స్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ లో జరిగిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ ,హైదర్ నగర్, వివేకానంద నగర్, కూకట్ పల్లి(పార్ట్) డివిజన్ల పరిధిలోని దివ్యాంగుల సాధికారిత కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, మాధవరం రోజాదేవి రంగరావు, తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని విభిన్న ప్రతిభావంతులకు( దివ్యాంగులకు) ఉచిత ఉపకరణాలను సహాయ పరికరాలను అందచేసిన పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, దివ్యాంగులను సమాజంలో ఎటువంటి వివక్ష లేకుండా చూడాలని , సమానత్వం గా చూడలని , సమాజంలో ప్రతి ఒక్కరినీ సమానంగా చూడలని , దివ్యంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలని ,వారు ఎంచుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పి ఎస్ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జిహెచ్ఎంసి సంస్థ అలింకో ఇండియా సంస్థ సమన్వయంతో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న విభిన్న ప్రతిభావంతులకు(దివ్యాంగులకు) ఉచిత ఉపకరణాలను మరియు సహాయ పరికరాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసు తో దివ్యాంగుల కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు అని, కోట్ల రూపాయలు వెచ్చించి ఆసరా ఫించన్ ,ఉచిత సహాయ పరికరాలు పంపిణీ చేస్తుంది అని దివ్యాంగులు సమాజంలో మన అందరి మధ్య కలివిడిగా తిరిగేలా వారి కాళ్ళ పై వాళ్ళు నిలబడేలా ఆత్మ స్థైర్యం నింపారని, వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపినారు అని పి ఎస్ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులకు(దివ్యాంగులకు) దివ్యాంగులకు వీల్ ఛైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, బ్లైండ్ స్టిక్స్ , ఉత కర్రలు వంటి మొదలగు వివిధ పరికరాలు అందచేయడం జరిగినది అని దివ్యంగుల కు ఎంతగానో ఉపయోగపడుతుంది అని, వారికి చేదోడు వాదోడుగా నిలుస్తాయి అని, అర్హులైన ప్రతి ఒక్కరికి మరిన్ని ఉపకరణాలు రాబోయే రోజులలో దశల వారిగా అందచేస్తామని పి ఎస్ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే దివ్యాంగులకు 6,000 రూపాయల ఆసరా పెన్షన్ లు అందచేయడం జరిగుతుంది అని, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, సదరం సర్టిఫికెట్ ల సమస్యలు పరిష్కరిస్తామని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని, ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని, అన్ని విధాలుగా సహాయపడుతానని పి ఎస్ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. బతుకమ్మ, బోనాల తో స్వాగతం పలకడం జరిగినది. అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి .దివ్యాంగుల కోసం ఉచిత వైద్య శిభిరం ను నిర్వహించడం జరిగినది అని, దివ్యాంగులను పి ఎస్ సి చైర్మన్ గాంధీ శాలవతో ఘనంగా సత్కరించిచడం జరిగినది. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, నాయకులు ,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ చారి త్యాగం మరువలేనిది


**-డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి**




**నారాయణఖేడ్, డిసెంబర్ 03 (తరంగాలు)** మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి త్యాగం మరువలేనిదని డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని నారాయణఖేడ్ ఆర్టీసీ బస్టాండ్ ముందు గల ఆయన విగ్రహానికి మంగళవారం పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని అందరూ చూస్తుండగానే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ అంటూ నినాదిస్తూ ఉద్యమకారుల్లో స్ఫూర్తిని నింపిన గొప్ప త్యాగజీవి శ్రీకాంత్ చారి అన్నారు.ఆయన ఆత్మబలిదానంతోనే ఉద్యమం ఉవ్వెత్తున లేచింది అన్నారు.స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమ కారులను కేసీఆర్ తన స్వార్థానికి వాడుకొని అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యమకారుల కుటుంబాలను నిర్లక్ష్యం చేశారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల కుటుంబాలను గౌరవప్రదమైన స్థానం కల్పించారు అన్నారు.తెలంగాణ సమాజం శ్రీకాంత్ చారి చేసిన త్యాగం ఏనాటికి మరిచిపోదు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శరనంటూ వచ్చే ప్రతి ఒక్కరినీ రక్షించే దైవం హరిహసుత అయ్యప్ప

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 03 (తరంగాలు)** దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని 24వ వార్డు కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ కుమారుడు అర్కల ఓంకార్ (కన్నె స్వామి) ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ శరణు శరణు అయ్యప్ప అంటూ తనను నమ్మి కొలిచే భక్తులను కాపాడుకునే దైవం ఆ హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుందిగల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ




**నారాయణఖేడ్, డిసెంబర్ 03 (తరంగాలు)** నారాయణఖేడ్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాపాలన విజయోత్సవాల ర్యాలీని నిర్వహించారు.ఆర్డీఓ అశోక్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్,మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లు ఆనంద్ స్వరూప్ శెట్కార్,దారం శంకర్ ల ఆధ్వర్యంలో కార్యాలయం నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాకారుల బృందంతో కళా ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్,కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు కనీస వేతన చట్ట ప్రకారం 18 వేల రూపాయల వేతనం నిర్ణయించాలి.

**-ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి.**

**-తొర్రూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలితకు ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినతి.**



**తొర్రూరు డిసెంబర్ 03 (తరంగాలు)** ఫిబ్రవరిలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లకు కనీస వేతన చట్ట ప్రకారం 18 వేల రూపాయల నెలసరి వేతనం నిర్ణయించాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటియు) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఆశా వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలితకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రం తీసుకున్న మెడికల్ ఆఫీసర్ వెంటనే స్పందించి మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి చేరవేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రెసిడెంట్ ఆకు మాధవి మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన ఆశా వర్కర్ల జీవితం మారడం లేదని ఆశా వర్కర్లు అందరూ సంఘటితంగా ఉన్నప్పుడే మన సమస్యలను పరిష్కరించుకోగలుగుతామని అన్నారు. కనీస వేతన చట్ట ప్రకారం ఆశా వర్కర్లకు 18 వేల రూపాయల నెలసరి వేతనం అందజేయడమే కాకుండా.. పీఎఫ్, ఈఎస్ఐతో ఉద్యోగ భద్రత కల్పించాలని.. గతంలో ఇచ్చిన హామీ ఆశా వర్కర్లకు 50 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని.. రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ 5 లక్షల రూపాయలు వర్తింపజేయాలని... సంవత్సరం 20 రోజుల వేతనంతో కూడిన సెలవులు వర్తింపజేయాలని ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

## బస్తీ దవఖానాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు




**కూకట్ పల్లి డిసెంబర్ 03 (తరంగాలు)** కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశానుసారం డివిజన్లోని వెంకటేశ్వర్ నగర్, బాగా అమీర్ బస్తీ దవాఖానా లలో స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆకస్మిక తనిఖీలు చేసి పేషంట్లని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీ దావకానలా పరిస్థితి మరి అద్వానంగా మారింది అని గత పది నెలల నుండి హాస్పటల్లో మెడిసిన్స్ స్టాక్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు బిపి, షుగర్, దగ్గు, జలుబు, జ్వరం ఇలాంటి కామన్ మెడిసిన్స్ కూడా ప్రభుత్వం ఇవ్వలేక పోతుంది ,హాస్పిటల్ లోని డాక్టర్స్ కి స్టాఫ్ కి సరిగ్గా జీతాలు అందించలేకపోవడం, గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లు ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం కెసిఆర్ గారు పేద ప్రజలకు మంచి ఉద్దేశంతో ఎలాంటి కష్టం కలగకుండా ఉండాలని బస్తీ దౌఖానాలు ఓపెన్ చేశారు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నంతవరకు పేద ప్రజలకు గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారందరికీ సమయానికి మందులు మరియు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ బస్తీ దవఖానాలను మూసివేసే పరిస్థితికి తీసుకొస్తుంది ఇలా పేద ప్రజలను ఇబ్బంది పెడుతూ విజయోత్సవ సభలు జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, జగదీష్ గౌడ్, బాబు, యాదగిరి,ఎర్ర లక్ష్మయ్య, సోమయ్య, రమేష్ రావు, సత్యనారాయణ, కొండలరావు, విద్యాసాగర్, శ్రీనివాస్, ప్రవీణ్, కిరణ్,

## మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలో ఉన్న జెబి పత్తి మిల్లు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించిన రైతులు



**మునుగోడు డిసెంబర్ 03 (తరంగాలు)**
ఈ పత్తి మిల్లుకు వచ్చే పత్తిని తేమ మరియు నాణ్యత పేరుతోటి కింటల్ నుండి మూడు క్వింటాళ్ల వరకు కట్ చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా సీసీఐ అధికారులు మిల్లు యాజమాన్యం, మధ్య దళారీలు కలిసి రైతులను మోసం చేస్తున్నారు. రైతుల వద్ద కట్ చేసిన పత్తిని రసీదులో వేయకుండా తరుగును తీసేసి వేస్తున్నారు మంగళవారం రోజున రైతులు మిల్లు యాజమాన్యాన్ని ప్రశ్నించడం జరిగింది. మొత్తం టోటల్ పత్తి వేసి అందులో కెళ్ళి తరుగు తీయాలి కానీ తరువు తీసేసి వేయడం ఏంటని ప్రశ్నించడం జరిగింది. రైతుల అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోవడంతో రైతులు మెరుపు ధర్నా చేయడం జరిగింది,వెంటనే మునుగోడు ఎస్సై మరియు సిబ్బంది మరియు వ్యవసాయ అధికారులు వచ్చి అక్కడ జరుగుతున్నటువంటి విషయాలను తెలుసుకొని మిల్లు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుండి ఇలాంటివి జరిగితే సహించేది లేదని చెప్పడం జరిగింది,

**కొసమెరుపు**
అధికారులు పోగానే వెంటనే మిల్లు యాజమాన్యం, సీసీఐ అధికారులు తమ పాత బుద్ధులు పోగొట్టుకోలేక రైతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, దయచేసి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దగ్గరుండి రైతులకు న్యాయం చేయవలసిందిగా చేతులు జోడించి రైతులు వేడుకుంటున్నారు

## తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు.

-తొన్నునూరి శ్రీకాంత్ గౌడ్ బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




**హైదరాబాద్ డిసెంబర్ 03 (తరంగాలు)**
శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో బి.ఆర్.ఎస్. వి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొన్నునూరి. శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ గారు నవంబర్ 29 నాడు ఆమరణ నిరాహార దీక్ష కు వెళ్తుండగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఉద్యమం ఆగిపోయేల సీమాంధ్ర నాయకులు కుట్ర చేస్తున్నారని గ్రహించి, నా చావుతో అయిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావాలనే ఆకాంక్షతో ఎల్బీనగర్ చౌరస్తాలో పెట్రోల్ పోసుకొని తన ఒంటిని కాల్చుకొని, ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ మలిదశ తొలి ఉద్యమ విద్యార్థి నాయకుడు శ్రీకాంత్ చారి అని గుర్తుచేశారు. ఈ రాష్ట్ర ఏర్పాటులో మీ త్యాగం మరువలేనిదని ఈ రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని మర్చిపోలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు వేల్పులకొండ వెంకటేష్, కాటం.శివ, రవికిరణ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయండి

-ప్రతి గీత కార్మికునికి బైక్ ఇవ్వాలి..
-ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా వృత్తి చేసే ప్రతి ఒక్కరికి సెప్టి మోకులు ఇవ్వండి
-ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పునరుద్ధరించండి
-ఏరియా హాస్పిటల్ నుండి డిఎల్ఆర్ పంక్షన్ వరకు భారీ ర్యాలీ
-కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణగౌడ్ .




**ములుగు డిసెంబర్ 03 (తరంగాలు)**
రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వీరి ఉపాధి మెరుగుపడే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పునరుద్ధరించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి రమణగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున జిల్లా సదస్సు ములుగు లోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా యం.వి.రమణగౌడ్ పాల్గొని ప్రసంగించారు. కల్లుగీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవాల సందర్భంగా తెలంగాణలో 10 ఏళ్ల ప్రయాణం కల్లుగీత వృత్తిలో ఉపాధి అంశం పై వారు మాట్లాడుతూ వృత్తిలో ఉపాధి మెరుగు పడాలంటే ప్రధానంగా చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలని, కల్లు కు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రకృతి పానీయం స్వచ్ఛమైన కల్లు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైందని దీనిని ఆధునిక పద్ధతుల ద్వారా ప్రజలకు అందజేయాలని తద్వారా గీత కార్మికుల ఉపాధి మెరుగు పడుతుందని అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం లో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన



చేసి 8 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగిందని, బిల్డింగ్ నిర్మాణం పూర్తయిందని అందుకు సంబంధించిన మిషనరీని నిర్మాణం చేశారన్నారు.కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ నేడు పడావు పడి ఉందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కల్లు గీత వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్టులు ఇవ్వాలని అన్నారు. పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, వృత్తి చేసే వారందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రజ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత వృత్తి ప్రమాదకరమైందని అయినా బ్రతుకుతెరువు కోసం వృత్తి చేస్తున్నారని అన్నారు. దీనిని ఆధునీకరించి గౌడ యువతి యువకులకు ఉపాధి కల్పించే ఆలోచన ప్రభుత్వం చేయాలని అన్నారు.జిల్లాప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు ఇవ్వాలని, నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటు చేయాలని, ఏజెన్సీ ఏరియాలో సొసైటీలు పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా ఈ సమావేశం లో సర్దార్ సర్వాయి పాపన్న మెమోరియల్ ట్రస్టు చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ గొల్ల పల్లి రాజేందర్ గౌడ్. ముస్నిపల్లి కుమార్ గౌడ్. కక్కెర్ల అశోక్ గౌడ్. కునుర్ అశోక్ గౌడ్ రంగు సత్యనారాయణ గౌడ్.బోనగాని సారయ్య గౌడ్. గడ్డం శ్రీధర్ గౌడ్.. గడ్డం రాజమౌళి గౌడ్ లోడే శ్రీనివాస్ గౌడ్. చిక్క ఆశోక్ గౌడ్ పులి రమేష్ గౌడ్. కోటగిరి సురేందర్ గౌడ్. గట్టు శంకర్ గౌడ్ తాటి లచ్చులు. రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ జక్కురాజుగౌడ్ తో పాటు 400 మంది గీత కార్మికులు పాల్గొన్నారు

## కేటీఆర్,హరీష్ రావు, కవితల పై మండి పడ్డ రాజ్ గోపాల్ రెడ్డి

-పది సంవత్సరాలు మీకు అధికారం ఇస్తే ప్రజలకు ఏం చేసారు
-ఒక్క సంవత్సరానికి ఎందుకు ఇంతా రాద్దాంతం చేస్తున్నారు.
-పేదలకు మంచి చేస్తుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే కేటీఆర్, హరీష్,కవిత జీర్ణించుకుంటలేరు.
-10 సంవత్సరాలలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెస్తున్నాం
-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో చేసిన అప్పులకు వడ్డీ లు కడుతూనే హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం
-ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తాం
-చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుంది.
-నా రాజకీయ రంగ ప్రవేశమే చేనేత కార్మికుల సమస్యలతో ప్రారంభమైంది
-ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారితో మాట్లాడి నేతన్నలకు 350 కోట్ల రుణమాఫీ చేయించాను
-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి నేతన్న లకు రుణమాఫీ చేయిస్తా.
-త్రిఫ్ట్ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తాం, సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తాం
-ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో రాజ్ గోపాల్ రెడ్డి





**చౌటుప్పల్ డిసెంబర్ 03 (తరంగాలు)**
యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చేనేత సమస్యలపై పోరాటం తోటే నా రాజకీయ రంగ ప్రవేశం జరిగిందని, చేనేత అన్నలకు నాకు అవినాభావ సంబంధం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అణగారిన వర్గాలు, పేదలు, నిరుద్యోగులు, రైతులు ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ ఉద్యమంలో స్వయంగా పాల్గొని కులాలకు, మతాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమాన్ని చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని,తెలంగాణ ఒక పార్టీదో, ఒక కుటుంబంతో కాదని, ప్రజా ఉద్యమం ద్వార తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నామని గుర్తు చేసారు...గత పది సంవత్సరాల కాలంలో చేనేత కార్మికులకు న్యాయం జరగలేదన్నారు. గత ప్రభుత్వాలు చేనేత కార్మికుల్ని చేనేత రంగాన్ని కేవలం ఓట్ల కోసం వాడుకున్నారే తప్పా నిజమైన ప్రేమ చూపించలేదన్నారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరలు వారితో నేపించి చేతులు దులుపుకొందని,పదేళ్ల పాటు చేనేతక సంఘాలకు ఎన్నికలు కూడా నిర్వహించకుండా సంఘాలను నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం అన్ని రంగాలను అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని, వాటి నుండి కోలుకోవడానికే ప్రభుత్వానికి సమయం పడుతుందని, గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తే , కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులకు మిత్తి కడుతూ పథకాలను కొనసాగిస్తుందన్నారు..

## కరువు ఛాయలు తో రైతుల్లో కలవరం

-భూగర్భ జాలాలు అడుగంటి వేలాది బోరు బావులు ఎండిపోయాయి
-రాచకొండ లో గోదావరి జాలాలతోనే రిజర్వాయర్
కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 03 (తరంగాలు)**
సమస్థాన్ నారాయణపురం మండల ప్రాంతం లో కరువు పరిస్థితులను రూపుమాపటానికి రాచకొండ ప్రాంతంలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి బస్వపురం రిజర్వాయర్ నుండి గోదావరి జాలాలను అందించి ఈ ప్రాంత రైతంగానికి సాగు నీరు అందించి శాశ్వతం పరిస్కారం చూపెందుకు అధికారులతో ప్రణాళికలు చేస్తున్నామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. నారాయణపురం మండలంలోని రైతులు ఎదురుకుంటున్న కరువు దుస్థితి పై స్థానిక కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఎలాంటి సాగునీటి వనరులు లేని ఈ ప్రాంతంలో ని రైతులు వర్షధారంగా భూగర్భ జలాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. గత 2 ఏళ్లుగా వర్షాలు కురవక కరువు ఛాయలు ఏర్పడ్డయి. దింతో భూగర్భ జాలాలు అడుగంటి వేలాది బోరు బావులు ఎండి పోయాని, నూటికి 90% పంట భూములు బీడుగా కనిపిస్తున్నాయని ఎమ్మెల్యేకు తెలియజేయడం జరిగింది. రైతుల సమస్యలు, కరువు పరిస్థితి ని విన్న అయన రాచకొండ ప్రాంతంలో నిర్మించే రిజర్వాయకు బస్వపురం రిజర్వాయర్ నుండి గోదావరి జలాలు అందించి ఈ ప్రాంతానికి శాశ్వతమైన సాగు నీటి పరిస్కారం చూపెందుకు నీటిపారుదల శాఖ అధికారులతో ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రములో డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ , డీసీసీ కార్యదర్శి ఏపూరి సతీష్,



మాజీ సర్పంచులు కొనరెడ్డి నర్సింహా, దోనూరి జైపాల్ రెడ్డి , నోముల మాధవరెడ్డి, పాక్స్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ , నాయకులు మునగాల రమణారెడ్డి, రాచకొండ రమేష్, చిలివేరు అంజయ్య, గజం సత్యం,తదితరులు పాల్గొనడం జరిగింది.

## బిజినెస్

# రూ.79 వేలకు బంగారం..
## వెండి మెరుపులు ఇలా..!



దేశ రాజధాని ఢిల్లీలో వరుసగా రెండో రోజు తులం బంగారం (24 క్యారట్లు) ధర తగ్గింది. మంగళవారం తులం బంగారం ధర రూ.200 తగ్గి రూ.79 వేలకు చేరుకున్నది. సోమవారం 99.9 శాతం బంగారం తులం ధర రూ.79,200 వద్ద నిలిచింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.200 పతనమై రూ.78,600లకు చేరుకున్నది. మరోవైపు కిలో వెండి ధర మంగళవారం రూ.2,400 వృద్ధి చెంది రూ.92,400 వద్ద స్థిర పడింది. ఇండస్ట్రీయల్ మార్కెట్ నుంచి గిరాకీ రావడంతో వెండికి డిమాండ్ పెరిగిందని బులియన్ మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో తులం బంగారం ఫిబ్రవరి డెలివరీ ధర రూ.146 వృద్ధితో రూ.76,833 పలికింది. కిలో వెండి ధర రూ.1,251 పెరిగి రూ.92,061 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్‌లో ఔన్స్ బంగారం ధర 7.40 డాలర్లు పుంజుకుని 2,665.90 డాలర్లు పలికింది. ఔన్స్ వెండి ధర 1.93 శాతం పెరిగి 31.46 డాలర్లకు చేరుకుంది. ద్రవ్యోల్బణం తగ్గడంతోపాటు అమెరికాలో లేబర్ మార్కెట్ స్థిరంగా కొనసాగుతుండటంతో డిసెంబర్‌లో వడ్డీరేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయని యూఎస్ ఫెడ్ రిజర్వ్ చైర్మన్ క్రిస్టోఫర్ వాలర్ తెలిపారు.

## ఇంకా ప్రజల వద్దే రూ.6,839 కోట్ల విలువైనరూ.2వేల నోట్లు : ఆర్బీఐ



ఇంకా రూ.6,839 కోట్ల విలువైన రూ.2000 నోట్లు చలామణిలో ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ప్రకటించింది. 2023 మే 19న రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది. నాటి నుంచి నవంబర్‌లో వ్యాపారం ముగిసే సమయానికి చలామణి నుంచి దాదాపు 98.08 శాతం మేర రూ.2వేల నోట్లు (%=ం 2,000 తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చాయని తెలిపింది. ప్రస్తుతం రూ.6,839 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు ప్రజల వద్ద ఉన్నాయని, అవి రావాల్సి ఉందని స్పష్టం చేసింది.కాగా, 2023 మే 19న చలామణి నుంచి రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్టు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. నాడు చలామణిలో ఉన్న ఈ నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లు. ఇదిలావుంటే నిరుడు అక్టోబర్ 7దాకా దేశంలోని అన్ని బ్యాంక్ శాఖల్లో రూ.2,000 నోట్ల మార్పిడి జరిగింది. ఆ తర్వాత నుంచి హైదరాబాద్‌తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ కార్యాలయాల్లో మాత్రమే ఈ మార్పిడికి వీలుంది. అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని ఆర్బీఐ శాఖల్లో రూ.2వేల నోట్లు మార్చుకోవచ్చు. కాగా, కేంద్ర ప్రభుత్వం నవంబర్ 2016లో రూ. 2000 నోట్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అప్పుడు చలమాణిలో ఉన్న రూ. 1,000, రూ.500 నోట్లను రద్దు చేసి రూ.2వేల నోట్లను చలామణిలోకి తెచ్చింది.

## 'మహీంద్రా'పై కోర్టుకెక్కిన ఇండిగో ఎయిర్‌లైన్స్.. అసలు ఏం జరిగిందంటే..?




మహీంద్రా ఎలక్ట్రికల్ ఆటోలిమిటెడ్‌పై ప్రముఖ దేశీయ విమానయాన సంస్థ ఇండిగో ఎయిర్‌లైన్స్ కోర్టుకెక్కింది. మహీంద్రా కొత్త ఎలక్ట్రికల్ వెహికల్‌లో 6ఈ పదాన్ని ఉపయోగించడాన్ని సవాల్ చేస్తూ కేసు వేసింది. మహీంద్రా కంపెనీ ట్రేడ్‌మార్క్ ఉల్లంఘనకు పాల్పడిందంటూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ జస్టిస్ అమిత్ బన్సల్ బెంచ్ ముందుకు విచారణకు రాగా.. విచారణకు నుంచి తప్పుకున్నారు. ఈ కేసులో విచారణ డిసెంబర్ 9న జరుగనున్నది. ఈ విషయంపై చర్చించేందుకు మహీంద్రా కంపెనీ తమను సంప్రదించేందుకు ప్రయత్నించిందని ఇండిగో తరఫు న్యాయవాది సందీప్ సేథీ కోర్టుకు వెల్లడించారు. వాస్తవానికి ఇండిగో ఎయిర్‌లైన్స్ '6ఈ'ని బ్రాండింగ్ సేవలకు వాడుకుంటున్నది.6ఈ ఫ్లెక్స్, 6ఈ ప్రైమ్, 6ఈ లింక్ పేరుతో ఎయిర్‌లైన్స్ సేవలు అందిస్తూ వస్తున్నది. తాజాగా మహీంద్రా ఆటో లిమిటెడ్స్ ఇటీవల కొత్తగా బీఈ 6ఈ మోడల్ కార్‌ని లాంచ్ చేసింది. బీఈ 6ఈతో పాటు ఎక్స్ఈవీ 9 కార్స్‌ని మహీంద్రా ఇటీవల ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ కొత్త కార్లు వచ్చే ఏడాది జనవరి నుంచి మార్కెట్‌లోకి అందుబాటులోకి రానున్నాయి. మహీంద్రా 6ఈని ఉపయోగించడంపై ఇండిగో అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రకటనలు, విమానయాన సేవలతో సహా వివిధ అవసరాల కోసం ఎయిర్‌లైన్స్ 2015లో 6ఈ ట్రేడ్‌మార్క్‌ని నమోదు చేసింది. మహీంద్రా ఎలక్ట్రికల్ ఇటీవల బీఈ 6ఈ ట్రేడ్‌మార్క్ ఆమోదం పొందింది.

# విధ్వంసం సృష్టించిన శివమ్ దూబె




గాయం నుంచి కోలుకుని తిరిగొచ్చిన టీమిండియా ఆల్‌రౌండర్ శివమ్ దూబె విధ్వంసం సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై తరఫున బరిలోకి దిగిన దూబె సిక్సర్లతో హోరెత్తించాడు. మంగళవారం సర్వీసెస్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో 36 బంతుల్లో అజేయంగా 71 పరుగులు సాధించాడు. ఏకంగా ఏడు సిక్సర్లు, రెండు ఫోర్లు బాదాడు. ఈ ఆల్‌రౌండర్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.12 కోట్లు వెచ్చించి రిటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. శివమ్ దూబెతో పాటు సూర్యకుమార్ యాదవ్ కూడా అర్ధశతకంతో చెలరేగాడు. 46 బంతుల్లో 70 పరుగులు చేశాడు. ఏడు ఫోర్లు, నాలుగు బౌండరీలు బాదాడు. వీరిద్దరు విరుచుకుపడటంతో పాటు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో సర్వీసెస్‌పై ముంబై 39 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 192 పరుగులు చేసింది. అయితే ముంబై శుభారంభం దక్కలేదు. 60 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. పృథ్వీ షా మూడు బంతులు ఎదుర్కొని డకౌటయ్యాడు. అజింక్య రహానె (22బీ 18 బంతుల్లో, 3 ఫోర్లు), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (20బీ 14 బంతుల్లో, 4 ఫోర్లు) ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. ఈ స్థితిలో బాదే బాధ్యతలు అందుకున్న సూర్య–దూబె ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. 66 బంతుల్లో నాలుగో వికెట్‌కు 130 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.అనంతరం ఛేదనకు దిగిన సర్వీసెస్ 19.3 ఓవర్లలో 153 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ మోహిత్ (54బీ 40 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకంతో ఒంటరి పోరాటం చేశాడు. నలుగురు బ్యాటర్లు ఖాతా తెరవలేకపోయారు. కాగా, గత మ్యాచ్‌లో ధారళంగా పరుగులు సమర్పించుకున్న శార్దూల్ ఠాకూర్ నాలుగు వికెట్లతో సత్తాచాటాడు. షామ్స్ ములాని మూడు వికెట్లు తీశాడు. ముంబై జట్టుకు శ్రేయస్ అయ్యర్ సారథి బాధ్యతలు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే.

## స్పోర్ట్స్

## బుమ్రాకు భయపడ్డ మైకేల్ వాన్!





పెర్త్ టెస్టులో జస్ప్రీత్ బుమ్రా అద్భుత ప్రదర్శనతో భారత్ విజయం సాధించి, సిరీస్‌లో 1–0 ఆధిక్యం సంపాదించింది. ప్రపంచంలోని అత్యుత్తమ పేసర్లలో ఒకరైన బుమ్రా, తన వేగం, లైన్, లెంగ్త్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ముప్పతిప్పలు పెట్టాడు. ఈ సందర్భంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్, బుమ్రాను ఎదుర్కోవడానికి ఒక సరళమైన మార్పు అవసరం అని పేర్కొంటూ, ఆస్ట్రేలియా తప్పిదాల నుంచి ఇంగ్లండ్ నేర్చుకోవాలని సూచించారు. 2025లో ఇంగ్లండ్ భారత్‌లో సుదీర్ఘ పర్యటన చేపట్టనుంది, ఇందులో 5 టెస్టులు, 5 టీ20లు, 3 వన్డేలు ఉంటాయి. ఈ సిరీస్‌లో బుమ్రా కీలక పాత్ర పోషిస్తాడని ఊహిస్తూ, వాన్ ఇంగ్లండ్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లను సమర్థవంతంగా వినియోగించాలని పిలుపునిచ్చాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఒక టెస్ట్ మ్యాచ్‌లో కుడిచేతి వాటం బ్యాటర్లపై బుమ్రా చూపిన ప్రభావాన్ని గుర్తు చేస్తూ, లెఫ్ట్ హ్యాండర్లు ఎక్కువగా ఉండడం అవసరం అని తెలిపారు. వాన్ తన కాలమ్‌లో పేర్కొన్నట్లుగా, బుమ్రా తన వేగంతో కుడిచేతి బ్యాటర్లకు ఎక్కువ ప్రమాదకరంగా మారాడు. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో తమ విజయంలో కీలకపాత్ర పోషించినప్పటికీ, భారత్ పర్యటన సమయంలో అతనికి ముందుభాగంలో మరింత ప్రాధాన్యత కల్పించాలని వాన్ అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు బుమ్రా ప్రభావాన్ని స్పష్టంగా చూపించగా, జట్టు సమతౌల్యాన్ని సాధించడానికి, బుమ్రా దాడిని తిప్పికొట్టడానికి అందరూ అందుబాటులో ఉన్న వ్యూహాలను పరిశీలిస్తున్నారు.

# ఫాస్టెస్ట్ సెంచరీలతో రెచ్చిపోతోన్న ఉర్విల్ పటేల్



భారత్ తరఫున టీ20 క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఉర్విల్ పటేల్.. ఈ ఫీట్ చేసిన 6 రోజుల తర్వాత మరోసారి అద్భుతం సృష్టించాడు. తాజాగా 36 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఐపీఎల్ 2025లో అమ్ముడుపోకుండా మిగిలిపోయిన తర్వాత అతని బ్యాట్ నుంచి ఇది రెండవ తుఫాను సెంచరీగా నిలిచింది. ఇటీవల నవంబర్ 27న త్రిపురపై 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. దీంతో రిషబ్ పంత్‌ను ఓడించి టీ20లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన భారత బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇప్పుడు ఉత్తరాఖండ్‌తో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గుజరాత్ తరపున ఆడిన ఉర్విల్ 41 బంతుల్లో 115 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని అద్భుత ఇన్నింగ్స్‌తో గుజరాత్ 41 బంతుల్లో 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఉర్విల్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. దీంతో గుజరాత్ తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును తానే బద్దలు కొట్టాడు. ఉర్విల్ రూ. 30 లక్షల బేస్ ధరతో ఐపీఎల్ వేలంలోకి ప్రవేశించాడు. కానీ, ఏ ఫ్రాంచైజీ అతనిపై ఆసక్తి చూపలేదు. దీంతో అతను అమ్ముడుపోలేదు. కానీ, ఇప్పుడు ఫ్రాంచైజీలు అతని తుఫాన్ ఇన్నింగ్స్‌తో చింతిస్తున్నాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. గుజరాత్ తరపున ఆదిత్య తారే అత్యధికంగా 26 బంతుల్లో 54 పరుగులు చేశాడు. అతనికి తోడు రవికుమార్ సమర్థ్ 54 పరుగులు చేశాడు. గుజరాత్‌లో విశాల్ జైస్వాల్ 27 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు.108 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన గుజరాత్ 13.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ పటేల్ 41 బంతుల్లో 115 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. అతను తన తుఫాను ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టాడు. అతడితో పాటు కెప్టెన్ అక్షర్ పటేల్ 18 బంతుల్లో 28 నాటౌట్‌గా నిలిచాడు.




## శివాజీగా కాంతార హీరో రిషబ్‌శెట్టి

కాంతార సినిమాతో కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు హీరో రిషబ్ శెట్టి . ఈ స్టార్ యాక్టర్ ఇప్పటికే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో జై హనుమాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో క్రేజీ బయోపిక్‌తో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. రిషబ్ శెట్టి నటిస్తోన్న బయోపిక్ శివాజీ మహారాజ్. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఖడ్గం చేత బట్టిన శివాజీ మహారాజ్‌గా వీరత్వం ఉట్టిపడే లుక్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు రిషబ్ శెట్టి. లెజెండరీ మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ నేపథ్యంలో హిస్టారికల్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీని సందీప్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2027 జనవరి 1న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇది సినిమా కంటే ఎక్కువగా ఉండబోతుంది. అపారమైన అసమానతలను అధిగమించి.. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి శాశ్వతమైన వారసత్వాన్ని సృష్టించిన యోధుడికి నివాళిగా వస్తోందని మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది.

## బికినీయే పెద్ద సమస్య అయ్యింది

### ఈ మధ్య కాలంలో వివాదాలతోనే..

ఈ మధ్య కాలంలో సినిమాలతో కన్నా వివాదాలతోనే ఎక్కువగా వార్తల్లో ఉంటున్నారు సీనియర్ బ్యూటీ నయనతార.రీసెంట్‌గా తన పర్సనల్ ప్రొఫెనల్ లైఫ్ నేపథ్యంలో ఓ డాక్యుమెంటరీ చేసిన నయన్, ఆ షోలో కెరీర్ ఎర్లీ డేస్‌లో ఎదురైన ఇబ్బందుల గురించి ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. లేటెస్ట్ షోలో తన కెరీర్ ఎర్లీ డేస్‌లో ఎదురైన ఇబ్బందుల గురించి మాట్లాడారు నయనతార. గజిని సినిమాలో తన లుక్స్ విషయంలో అప్పట్లో దారుణమైన ట్రోల్స్ వచ్చాయని గుర్తు చేసుకున్నారు.డైరెక్టర్ ఎలాంటి డ్రెస్ వేసుకోమంటే నేను అదే వేసుకున్నా.. కానీ ఆ సినిమాలో నేను లావుగా ఉన్నానంటూ చాలా మంది కామెంట్ చేశారని గుర్తు చేసుకున్నారు. బిల్లా సినిమా టైమ్‌లోనూ అలాంటి ఇబ్బందులే ఎదుర్కొన్నా అన్నారు నయన్. ఆ సినిమాలో బికినీలో కనిపించటంతో ఒక్కసారిగా ఇండస్ట్రీ సర్కిల్స్‌లో డిస్కషన్ మొదలైందన్నారు.తాను బికినీ వేసుకోవటం అందరికీ సమస్యలా మారిందన్నారు. కానీ తాను ఏదో ప్రూవ్ చేయాలని అలా చేయలేదని, కేవలం కథ డిమాండ్ మేరకే బికినీ వేసుకున్నా అన్నారు నయన్.డిజిటల్ షో విషయంలోనూ వివాదాలను ఫేస్ చేశారు నయన్. ఆ షోలో నానూమ్ రౌడీదాన్ సినిమా కంటెంట్ వాడటంపై ధనుష్ అభ్యంతరం చెప్పటంతో సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు నయనతార. దీంతో ఈ ఇద్దరి వివాదం ఇండస్ట్రీ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అయ్యింది.





## ఓటీటీలోకి సూర్య కంగువ..

### స్ట్రీమింగ్ టైం ఫిక్సయినట్టే..!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య  కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం కంగువ . శివ దర్శకత్వంలో పాన్ ఇండియా చిత్రంగా వచ్చిన ఈ మూవీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్య సినిమాగా విడుదలైంది. నవంబర్ 14న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంతోపాటు వివిధ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా రిలీజైన ఈ చిత్రానికి మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది.తాజాగా కంగువ డిజిటల్ స్ట్రీమింగ్‌కు సంబంధించిన న్యూస్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో కంగువ డిసెంబర్ 12న ప్రీమియర్ కానుంది. అంటే థియేటర్లలోకి వచ్చిన నెల రోజులకు ఓటీటీలోకి రాబోతుందన్నమాట. అయితే దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకవేళ ఇదే నిజమైతే థియేటర్లలో మిస్సయిన ప్రేక్షకులు కంగువను ఇక ఓటీటీలో చూసేయొచ్చన్నమాట. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. బాబీ డియోల్ విలన్‌గా నటించాడు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కించాయి. ఫ్రెంచ్, స్పానిష్, ఇంగ్లీష్ సహా ఎనిమిది భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.




## ఆ పాటకు ఇంకా బాగా డాన్స్ చేయాల్సింది..

### -షాకింగ్ కామెంట్స్ చేసిన మిల్కీ బ్యూటీ



మిల్కీ బ్యూటీ తమన్నా.. ప్రస్తుతం బాలీవుడ్ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది. ఈ బ్యూటీ తెలుగులో చివరిగా భోళాశంకర్ సినిమాలో నటించి మెప్పించింది. ఆతర్వాత హిందీలోనే ఎక్కువగా సినిమాలు చేస్తుంది. తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో సినిమాలు చేసి ఆకట్టుకుంది ఈ అమ్మడు. 2005లో, తమన్నా మార్చి 4న విడుదలైన హిందీ చిత్రం చంత్సా రోషన్ షెహ్రాతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. మంచు మనోజ్ హీరోగా నటించిన శ్రీ అనే సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. కాగా హ్యాపీ డేస్ సినిమాతో క్రేజ్ తెచ్చుకుంది.  ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. అలాగే తక్కువ సమయంలోనే తెలుగులో యంగ్ హీరోతో పాటు స్టార్ హీరోల సినిమాల్లోనూ నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ.  ఇదిలా ఉంటే హీరోయిన్ గా చేస్తూనే స్పెషల్ సాంగ్స్ లోనూ అదరగొట్టింది తమన్నా.  సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన జైలర్ సినిమాలో స్పెషల్ సాంగ్ లో మెరిసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ ఈ సాంగ్ గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆ సాంగ్ కు పూర్తి సహకారం అందించలేకపోయాను అని తెలిపింది తమన్నా.  డాన్సుల విషయంలో స్త్రీ 2 సాంగ్ చేసినప్పుడు చాలా తృప్తిగా అనిపించింది. జైలర్ సినిమాలో చేసిన నువ్వు కావాలయ్యా సాంగ్ కి అన్యాయం చేశానేమో అనిపిస్తుంది ఆ సాంగ్ కి ఇంకా డాన్స్ బాగా చెయ్యొచ్చు అనిపించింది అని తమన్నా చెప్పుకొచ్చింది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**